



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 277 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 13 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 277 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 13 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur







- గుజరాత్ లోని అహ్మదాబాద్ మేఘానీ నగర్ వద్ద ఘటన
- లండన్ వెళ్తున్నఫ్లైట్ టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం
- మెడికల్ కాలేజీ మెస్, నివాసాలపై పడ్డ ఫ్లైట్
- పరిసరాల్లో దట్టమైన పొగలు.. కొనసాగుతున్న రెస్క్యూ
- సహాయ చర్యల్లో 24 అంబులెన్సులు.. ఆస్పత్రికి బాధితులు

# కుప్పకూలిన విమానం

## 242 మంది దుర్మరణం

**230 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది.. ఇద్దరు పైలట్లు**

వివరాలు 2లో..

- విమాన ప్రమాదం హెల్ప్ లైన్ నంబర్లు
- ఎయిన్ఇండియా 1800 5691444
- అహ్మదాబాద్ పోలీస్ 07925620359

**ప్రయాణికుల వివరాలు**

- 169 మంది భారతీయులు
- 53 బ్రిటీషర్స్
- ఏడుగురు పోర్చిగీస్
- ఒకరు కెనడియన్
- పది మంది సిబ్బంది



**ఒకే ఒక్కడు... విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు... కానీ...!**

- అహ్మదాబాద్‌లో కుప్పకూలి మంటల్లో చిక్కుకున్న ఎయిర్ ఇండియా విమానం
- టేకాఫ్ అయిన కొద్దిసేపటికే జరిగిన ఘోర దుర్ఘటన
- విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, ఆచూకీ కోసం గాలింపు
- ప్రాణాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్వాస్ కుమార్
- ఆత్మీయుల సమాచారం కోసం ఆసుపత్రి వద్ద బంధువుల దీనస్థితి

## విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం: రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి



పెన్ పవర్ డెస్క్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయక చర్యలు అందించాలని కేంద్ర మంత్రులను ప్రధాని ఆదేశించారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందాను. ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" – రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

వివరాలు 2లో..

## ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభమైంది

- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందన్న మంత్రి
- గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చామని వ్యాఖ్య
- దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్న మంత్రి
- బాబు సూపర్ సిక్స్ లో 'తల్లికి వందనం' హామీ నిలబెట్టుకున్నామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అన్న లోకేశ్
- ప్రజల ఆశలు నెరవేర్చే బాధ్యత తమపై ఉందని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై మంత్రి నారా లోకేశ్ విలేకరుల సమావేశం



వివరాలు 2లో..

## బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు

- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- వైసీపీ కుట్రలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని చూస్తోందని ఆరోపణ
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం
- అమరావతిపై వ్యాఖ్యలు, పొదిలి ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం
- ఇప్పటివరకు తన మంచితనమే చూశారని, ఇకపై ఉపేక్షించబోనని తీవ్ర హెచ్చరిక
- పొగాకు రైతులకు క్వింటాకు రూ.12 వేలు ఇస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం

వివరాలు 2లో..

## మానసికంగా చచ్చిపోయాను పేర్ని నేని కంటతడి



- తన కుటుంబాన్ని వేధిస్తున్నారన్న పేర్ని నాని
- నమ్మిన వ్యక్తే తనను మోసం చేశాడని ఆవేదన
- తన పరిస్థితి పగవాడికి కూడా రాకూడదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

వివరాలు 2లో..

## రోడ్డు పక్కన ఓ బిల్డింగ్ ను చూసి ఆశ్చర్యపోయిన రఘురామ... కూల్చివేతకు ఆదేశాలు!

- పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల్లో మూడంతస్తుల భవనం
- అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన రిటైర్డ్ ఉద్యోగిని
- సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో గుర్తించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు
- నిబంధనలకు విరుద్ధమని తేల్చిన గ్రామ కార్యదర్శి
- వెంటనే కూల్చివేయాలని అధికారులకు డిప్యూటీ స్పీకర్ ఆదేశం

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండల కేంద్రంలో కేవలం 16 గజాల స్థలంలో నిర్మించిన మూడంతస్తుల భవనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఈ కట్టడంపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే దాన్ని కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే, పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఓ రిటైర్డ్ ఉద్యోగిని అయిన చంద్రావతి 16 గజాల స్థలంలో రెండు అంతస్తుల భవనం నిర్మించి, దానిపై రేకులతో మరో అంతస్తును ఏర్పాటు చేశారు. గురువారం పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్

వివరాలు 2లో..



## రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు




- సీఎం చంద్రబాబుకు మద్దతిస్తున్నారన్న రోజా వ్యాఖ్యలపై షర్మిల ఆగ్రహం
- రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండించిన పీసీసీ చీఫ్
- తనకు, విజయమ్మకు వైకాపా అక్రమ సంబంధాలు అంటగట్టిందని ఆవేదన
- రక్త సంబంధమే తనపై విష ప్రచారం చేసిందని వ్యాఖ్య
- విజయమ్మను పార్టీ నుంచి పంపినప్పుడే వైసీపీ పతనం మొదలైందని విమర్శ
- రాష్ట్ర సమస్యలపై పోరాటాలకే తన మద్దతు ఉంటుందని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబుకు తాను మద్దతు పలుకుతున్నా నంటూ వైసీపీ నేత రోజా చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, రోజాపై నిప్పులు చెరిగారు. రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై, తన తల్లి విజయమ్మపై గతంలో చేసిన

వివరాలు 2లో..

## విమాన ప్రమాదం.. భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్!



వివరాలు 2లో..

- అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద బాధితులకు టాటా గ్రూప్ అండ
- మృతి చెందిన ప్రతి ఒక్కరి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటన
- క్షతగాత్రుల పూర్తి వైద్య ఖర్చులను తామే భరిస్తామని వెల్లడి

## ఎడిటర్ వ్యూ

### షర్మిలకు సొంత పార్టీలో సెగ.. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడానికి రీజన్ ఇదేనా?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లాయి.

**అధికార పార్టీని ఏమనకుండా...**

వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్మలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలిసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారు.

**అంతంత మాత్రంగా ఉన్న...**

ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.

**షర్మిలకు వ్యతిరేకంగా...**

ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

# కుప్పకూలిన విమానం 242 మంది దుర్మరణం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కుప్పకూలింది. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 171 విమానం... బోయింగ్ 787 రకానికి చెందినది. ఇది అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రన్‌వే 23 మీదుగా మధ్యాహ్నం 1:39 గంటలకు లండన్ గ్యాట్విక్ విమానాశ్రయానికి బయలుదేరింది. విమానంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది, 230 మంది ప్రయాణికులు సహా మొత్తం 242 మంది ఉన్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి కొద్ది నిమిషాల ముందు విమానం నుండి 'మేడే కాల్' జారీ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది. ప్రాణాపాయకరమైన అత్యవసర పరిస్థితిని సూచించడానికి అంతర్జాతీయంగా రేడియో కమ్యూనికేషన్ల ద్వారా ఉపయోగించే అత్యవసర ప్రక్రియనే 'మేడే కాల్' అంటారు. అయితే, ఈ 'మేడే కాల్'కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) నుండి ఎలాంటి స్పందన రాలేదని డీజీసీఏ పేర్కొనడం గమనార్హం.

**టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే దుర్ఘటన**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం ఏఐ171, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1:38 గంటలకు లండన్ గ్యాట్విక్‌కు టేకాఫ్ అయింది. అయితే, గాల్లోకి ఎగిరిన కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే విమానం కుప్పకూలింది. ప్రమాద వార్త తెలియగానే సహాయక బృందాలు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. విమానం కూలిపోతున్న దృశ్యాలు కొన్ని ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అవి చూపరులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి.ఈ దుర్ఘటనపై ఎయిర్ ఇండియా ఒక ప్రకటన విడుదల చేసింది. "ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయ పౌరులు, 53 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులు, ఒక కెనడియన్ జాతీయుడు ఉన్నారు" అని ఎయిర్ ఇండియా తెలిపింది. "గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నాం" అని పేర్కొంది. ప్రయాణికుల బంధువులు, కుటుంబ సభ్యుల సమాచారం కోసం ప్రత్యేకంగా ఒక హాట్‌లైన్ నంబర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. "మరింత సమాచారం అందించేందుకు 1800 5691 444 అనే ప్రత్యేక ప్యాసింజర్ హాట్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేశాము," అని పూర్తిస్థాయి సేవలందించే ఈ విమానయాన సంస్థ తన ప్రకటనలో జోడించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి అన్ని విమాన సర్వీసులను తదుపరి ప్రకటన వెలువడే వరకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.కాగా, ప్రమాదం జరిగిన తీరు చూస్తే, విమానంలోని వారు బతికి బయటపడే అవకాశాలు స్వల్పం అని తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు

- మొదటి పేజీ తరువాయి

కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. "ఇప్పటివరకూ నా మంచితనం మాత్రమే చూశారు. ఇకపై ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

"సమస్యలను అధిగమించడానికి మేము ప్రయత్నిస్తుంటే, రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి కొందరు అండగా నిలుస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఎందుకు మద్దతివ్వాలని ఆయన ప్రశ్నించారు.అమరావతిపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "దేవతల రాజధాని అమరావతిని వేశ్యల నగరమా? ఎంత అహంకారం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడతారు?" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పొదిలిలో గొడవలు సృష్టించారని, అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారని ఆరోపించారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడంపైనా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా? ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని జగన్ ను నిలదీశారు.

పొగాకు రైతులకు తమ ప్రభుత్వం క్వింటాకు రూ.12 వేల ధర కల్పిస్తోందని చంద్రబాబు తెలిపారు. అయితే, బాధ్యత లేకుండా వేలాది మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారని విమర్శించారు."శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రౌడీయిజం చేసి పెత్తనం చెలాయించాలనుకుంటే అలాంటి ఆటలు సాగనివ్వను" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు

- మొదటి పేజీ తరువాయి

దారుణమైన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ ఆవేదన చెందారు."రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు. నా రక్త సంబంధమే నా మీద విష ప్రచారం చేసింది. నేను వైఎస్సార్‌కే పుట్టలేదని దారుణంగా ప్రచారం చేశారు. విజయమ్మకు నేను అక్రమ సంతానం అని కూడా ప్రచారం చేశారు. మీరు చేసిన ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యల వల్ల నేను ఎంతగా మానసిక క్షోభ అనుభవించి ఉంటానో ఆలోచించండి" అంటూ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో తన సోదరుడు కష్టాల్లో ఉన్నారని తెలియగానే, రక్త సంబంధానికి విలువ ఇచ్చి 3,200 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేశానని షర్మిల గుర్తుచేశారు. "మీరు మనుషులు కాదు. రక్త సంబంధం గురించి మాట్లాడటానికి మీకు సిగ్గుండాలి. విజయమ్మను పార్టీ నుంచి

బయటకు పంపిన రోజే మీ పతనానికి పునాది పడింది. ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకోవాలని కోరుతున్నాను" అని వైసీపీ నేతలను ఉద్దేశించి షర్మిల ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర సమస్యలపై జరిగే ప్రజా పోరాటాలకు మాత్రమే తన మద్దతు ఉంటుందని షర్మిల స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజల పక్షాన నిలబడతానని ఆమె పునరుద్ఘాటించారు. షర్మిల వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభమైంది

సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లో ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. ఈ రోజుతో 24వ కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నాం.

**గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం**

గడచిన పదేళ్లలో రానిపెట్టుబడులు ఈ ఏడాది కాలంలో తీసుకురావడం జరిగింది. రూ. 9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్ లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అలాగే భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి.

**దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**బాబు సూపర్ సిక్స్ లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేయడం జరుగుతుంది. తల్లికి వందనం కింద దాదాపు 60శాతం కుటుంబాలు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్లలోనే నగదు జమచేయడం జరుగుతుంది. బాబు సూపర్ సిక్స్ లో మరొక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవడం జరిగింది.

**సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి**

దేశంలో ఎవరూ చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం చేపట్టడం జరిగింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ఈ ప్రభుత్వానికి జోడెద్దుల బండి. మాకు చాలా క్లియర్ మాండేట్ ఇచ్చారు. ఓ వైపు ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా చేస్తూ.. ప్రజలు ఏ ఆశతో కూటమికి 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారో ఆ ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# రోడ్డు పక్కన ఓ బిల్డింగ్ ను చూసి ఆశ్చర్యపోయిన రఘురామ... కూల్చివేతకు ఆదేశాలు!

- మొదటి పేజీ తరువాయి

రఘురామకృష్ణరాజు దృష్టికి ఈ వింత నిర్మాణం వచ్చింది. ఇంత చిన్న స్థలంలో మూడంతస్తుల భవనం ఉండటంతో ఆయన ఆశ్చర్యపోయి, అధికారులను ఆరా తీశారు. ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని గ్రామ కార్యదర్శి గోపి డిప్యూటీ స్పీకర్‌కు వివరించారు. చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణం చేపట్టారని తెలిపారు. దీంతో రఘురామకృష్ణరాజు అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఇంత పెద్ద నిర్మాణం జరుగుతుంటే ఏం చేస్తున్నారని

ప్రశ్నిస్తూ మండిపడ్డారు. ఈ అక్రమ కట్టడాన్ని తక్షణమే కూల్చివేయాలని ఆయన అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. డిప్యూటీ స్పీకర్ ఆదేశాలతో అధికారులు తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

### విమాన ప్రమాదం.. భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్!

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఎయిరిండియా యాజమాన్య సంస్థ టాటా గ్రూప్ అండగా నిలిచింది. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన టాటా గ్రూప్, మృతుల కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ప్రతి కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా, ఈ ప్రమాదంలో గాయపడిన వారి వైద్య ఖర్చులన్నింటినీ తామే భరిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎయిరిండియా ప్రమాద ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఈ బాధను మాటల్లో చెప్పలేకపోతున్నాం. ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని ఆయన అన్నారు.

"ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ తరఫున రూ.1 కోటి అందజేస్తాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. అంతేకాకుండా, బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ తన ప్రకటనలో వివరించారు.

### విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం: రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి

- మొదటి పేజీ తరువాయి

"అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" – ప్రధాని నరేంద్ర మోదీ "విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" – కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీప్రమాదంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.

**హృదయవిదారకం: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్**

లండన్ గాట్విక్‌కు బయల్దేరిన విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని విచారం చెందారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.


**రంగంలోకి 'ఏఏఐబీ'**

విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### మానసికంగా చచ్చిపోయాను

- మొదటి పేజీ తరువాయి

వెలువడిన నాటి నుంచి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వరకు వైసీపీ కేడర్‌పై దాడులు చేయించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మాయమాటలతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని పేర్ని నాని విమర్శించారు. జూన్ 4వ తేదీన గెలిచి 12వ తేదీ దాకా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయకపోవడానికి కారణం.. ఆ మధ్య రోజుల్లో వైసీపీ కార్యకర్తలపై దాడులు చేయడానికే అని ఆయన అన్నారు. టీడీపీ శ్రేణులు ఇష్టానుసారం రెచ్చిపోయాయని, జగన్ జెండా మోసిన ప్రతి కార్యకర్త ఇంట్లోకి జువ్వలు, టపాసులు కాల్చి ఇంట్లో వేసి పైశాచిక ఆనందం పొందారని, భౌతిక దాడులకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సొంత టోల్ గేట్ పెట్టి డబ్బులు వసూలు చేశారంటూ కాకాణి గోవర్ధన్‌పై, బందరులో ఎవరో తలలు పగలుకొట్టారని కొడాలి నానిపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. తన మీద, తన భార్య మీద కూడా రేషన్ బియ్యం కేసు పెట్టారని నాని వాపోయారు.రేషన్ బియ్యం కేసుకు సంబంధించి పేర్ని నాని వివరణ ఇస్తూ, "నేను, నా అత్త మామలు కలిసి అద్దెకు ఇవ్వడానికి ఆ గోదాములు కట్టాం. నేను నమ్మిన వ్యక్తిని అక్కడ పెడితే... ప్రభుత్వ ఉద్యోగులు, అతను కలిసి తప్పు చేశారు. గోదాములు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బస్తాలు తరలింపులో తేడా వస్తుందని ఆ వ్యక్తి చెప్పాడు. తేడా వచ్చిన ఆ సొమ్ము కడతామని చెప్పాం. దీంతో జాయింట్ కలెక్టర్ లెటర్ రాసుకున్నారు. లెటర్ పైకి వెళ్లిన తర్వాతే అసలు కథ మొదలైంది" అని తెలిపారు. గోదాములో బియ్యం కొరత ఉంటుందని, ఫైన్ కట్టాలని జాయింట్ కలెక్టర్ చెప్పారని, రూ. కోటి 80లక్షలు కట్టాలని చెబితే, కోటి రూపాయలు అదే రోజు కట్టామని, మిగిలింది రెండు రోజుల్లో కడతామని చెప్పినా, అనూహ్యంగా అదే రోజు క్రిమినల్ కేసు పెట్టారని ఆయన వివరించారు. ఆంధ్రజ్యోతిలో వార్త వచ్చిందనే కారణంగానే కేసు పెట్టారని ఆరోపించారు. "22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పట్టుకున్నామని 'సీజ్ ద గోడౌన్' అన్నారు. కోర్టుకు వెళితే ఫైన్ కట్టించుకుని వదిలేయమని చెప్పింది" అని గుర్తు చేసుకున్నారు.



# ఉపాధి పనిలో వారానికి 100 ఇవ్వాల్సిందే.?

**రూ100 ఇస్తే 1200 కూలీ -లేకుంటే 600 మాత్రమే**
**ఇదేంటని ప్రశ్నించిన వారిని ముప్పతిప్పలు పెడుతున్న వైనం**
**అధికారులు హెచ్చరికలు బేఖాతరు**
**ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు తీరు**

**పీసీపల్లి పెన్ పవర్ జూన్ 12**

ఉపాధి పనిలో వారానికి 100 రూపాయలు లంచం ఇస్తే 1200 వేతనం. లేకుంటే 600 తోనే సరిపెట్టుకోవాల్సిందే. ఇదేంటని ప్రశ్నిస్తే ఇక ఇంటికే. ప్రభుత్వం మారినా పాలకులు మారినా ఫీల్డ్ అసిస్టెంట్లు తీరు మాత్రం మారలేదు. అటు కూటమి ప్రభుత్వానికి ఇటు స్థానిక ఎమ్మెల్యేకు తలనొప్పి చెడ్డపేరు తెచ్చే విధంగా వీరి పని తీరు ఉందని ఉపాధి కూలీలు వాపోతున్నారు . ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలకు ఒక వరంలాంటిది. అలాంటి పథకం పాలకుల నిర్లక్ష్యం అవినీతి మూలంగా అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయింది. వేతనాల చెల్లింపులు సకాలంలో జరగడం లేదు. పథకం అమలులో రాజకీయ జోక్యం పెరిగింది. వివరాల్లోకి వెళ్తే స్థానిక పిసిపల్లి మండలం లో లో పలు పంచాయితీల్లో 100 ఇస్తే 1200 రూపాయలు ఉపాధి కూలీలకు వేస్తున్నారని లేదంటే 600 రూపాయలు మాత్రమే కూలీ వేస్తున్నట్లు ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు వారాలుగా చేసిన పనికి కూలి డబ్బులు చెల్లించలేని చెబుతున్నారు. కాయా కష్టం చేసుకుని బతికే మేము ఐదు వారాలుగా వేతనాలు ఇవ్వకపోతే ఏం తిని బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు ఎలా వస్తాయని కూలీలు ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. ఇంటి దగ్గర ఉంటూ బాతాఖానీ చేస్తూ పనికి రాని వారికి కూడా మస్టర్ వేస్తున్నప్పుడు కష్టం చేసిన వారికి కనీసం కూలీ వేయకపోవడం దారుణంగా ఉందని చెబుతున్నారు. చాలా మంది కి జాబ్ కార్డు లేవని చెప్పారు . ఏ రోజు ఎంత వేతనం నమోదు చేస్తున్నారో తెలియదని కనీసం కొలతలు కోసం టెక్నికల్ అసిస్టెంట్ రావడం లేదన్నారు. బ్యాంకు ఖాతాకు డబ్బులు జమైతే తమ ఫోన్ కు మెసేజ్ వస్తుందని, అప్పుడు మాత్రమే వివరాలు తెలుస్తాయన్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారిని ముప్పు తిప్పలు పెడతారని, అందుకనే మౌనం దాల్చుతున్నామని చెబుతున్నారు . పని ప్రదేశంలో ఎండలకు సేద తీరేందుకు టెంట్లు, మజ్జిగ, మంచినీళ్ళు మాటే లేదన్నారు. పని ప్రదేశం నుండి రాను పోను రెండు గంటలు పడుతుందన్నారు.

**అధికారులు హెచ్చరికలు బేఖాతరు...:** ఉపాధి కూలీల దగ్గర 100 రూపాయలు వసూలు చేయడం తప్పని మండల స్థాయి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు ను హెచ్చరించినా ,వారి మాటను సైతం లెక్కచేయకుండా తమదైనశైలిలో దందాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎవరు చెప్పినా తగ్గేదే లేదన్నట్లు తమ వ్యవహార శైలి ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కూలీలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

**ఏపీఓ వివరణ...:** ఈ విషయం పై పెన్ పవర్ ఏపిఓ జహంగీర్ బాషా ను వివరణ కోరగా గతంలో జరిగిన సంగతి తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అయితే ఫీల్డ్ అసిస్టెంట్లు చేసేది తప్పు అని మండలంలోని అందరి ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించామని తెలిపారు. ఇంకో సారి ఉపాధి కూలీల దగ్గర 100 రూపాయలు వసూలు చేస్తున్నట్లు పిర్యాదు వస్తే మాత్రం అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పెన్ పవర్ ప్రకాశం

# ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ 'బ్రిలియంట్' ఐడియా

- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

- ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ లో పాల్గొన్న ఎంపి మాగుంట













**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 12**

ఇంటర్మీడియట్ అయిన తర్వాత దేశ విదేశాల్లో ఎలాంటి కోర్సులు ఉన్నాయి, ఏ కోర్సు కు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి తదితర విషయాలను విద్యార్థులు తెలుసుకునేందుకు ఇలాంటి ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఒంగోలు నగరంలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్ లో బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ -2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిధిగా పాల్గొని ఈ సందర్భంగా వివిధ విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను తిలకించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారిని అభినందిస్తూ, ఇలాంటి విద్యా కోర్సుల అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఇంటర్మీడియట్ అయిన తర్వాత దేశ విదేశాల్లో ఎలాంటి కోర్సులు ఉన్నాయి, ఏ కోర్సు కు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తదితర విషయాలను విద్యార్థులు తెలుసుకునేందుకు ఇలాంటి ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అకడమిక్ విద్య తో పాటు కమ్యునికేషన్ స్కిల్ పెంపొందించుకొని జీవితంలో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గురువారం ఏర్పాటుచేసిన ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ లో అనేక విశ్వవిద్యాలయాల ప్రతినిధులు వచ్చి ఆయా విశ్వవిద్యాలయాల్లో ఉన్న కోర్సుల వివరాలు, ఉద్యోగ అవకాశాలు తదితర వివరాలతో స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు కూడా ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బ్రిలియంట్ సంస్థ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైనదని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన జిల్లా విద్యార్థులు ప్రపంచం నలుమూలల తమ జిల్లా ఖ్యాతిని చాటి చెప్పాలని బ్రిలియంట్ సంస్థ ద్వారా అయితే బాగుంటుందని ఉద్బోధించారు. నగర మేయర్ గంగాడ సుజాత ల్యాప్ టాప్ లక్కీ డ్రా తీసి, విజేతలకి అందచేశారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ సంస్థ ఉచిత కంప్యూటర్ శిక్షణ కి సంబంధించిన పత్రాలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా. డా ఎస్.కె న్యామత్, మేనేజింగ్ డైరెక్టర్ తొహేరా, బ్రిలియంట్ సంస్థ కోర్స్ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఈవెంట్ మేనేజర్ నాగార్జున, క్యిస్ కళాశాల, కెఎల్ విశ్వవిద్యాలయం, వివిఐటి, విజ్ఞాన్ యూనివర్సిటీ, తదితర యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు,సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# అన్నదాత సుఖీభవ త్వరలో ప్రారంభం

**లబ్ది పొందురైతులు ఈ -కెవైసి చేసుకోవాలి**

**మండల వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయం లో పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నదని. ఇందులో భాగంగా ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిపొందబోయే రైతుల ఈ– కేవైసి ప్రక్రియ అన్నీ రైతు సేవా కేంద్రాలలో గురువారం నుంచి జరుగుతున్నదన్నారు. గిద్దలూరు మండలంలోని రైతులు వారి యొక్క ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ–కేవైసి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

# విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ డ్రెస్ పంపిణీ

**హెచ్ఎం భాస్కర్ నాయుడు.**



**పెన్ పవర్ ,కంభం జూన్ 12**

కంభం మండలంలోని ఎన్ ఆర్ తురిమెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ డ్రస్సులను తురిమెళ్ళ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మెయిన్ ఉద్దీన్ హెచ్ఎం భాస్కర్ నాయుడు అందజేశారు. గురువారం పాఠశాల పునః ప్రారంభం కావడంతో పేద మధ్య తరగతి విద్యార్థులు వచ్చే ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు ఆశించిన స్థాయిలో రావడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వేసవి సెలవుల అనంతరం వారి వారి కుటుంబాల వద్దకు వెళ్లి పిల్లలను బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మంచి విద్యను బోధించడం ఆయా తల్లిదండ్రులు గుర్తించి చేర్పించడం సంతోషంగా ఉంది అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని కళ్యాణి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పొదిలిలో తెలుగుదేశం విజయోత్సవ ర్యాలీ



**పొదిలి, పెన్ పవర్, జూన్ 12**

పొదిలిలో గురువారం నాడు తెలుగుదేశం పార్టీ విజయోత్సవ ర్యాలీ జరిగింది రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా పట్టణ శివారులోని అడ్డరోడ్డు వరకు జరిగింది ఈ సందర్భంగా వరికుంట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గల కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి పూర్తిచేసుకుని, దిగ్విజయంగా రెండవ సంవత్సరంలోకి వెళు తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ సంబరాలు చేసుకుంటుందన్నారు మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి పథంలోకి పయనిస్తుందని అనిల్ కుమార్ చెప్పారు నియోజకవర్గ అభివృద్ధి అన్ని విధాల శాసనసభ్యులు నారాయణరెడ్డి ద్వారానే సాధ్యపడుతుందని అనిల్ కుమార్ స్పష్టం చేశారు అనంతరం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మోటారు సైకిళ్ళతో నియోజకవర్గ కేంద్రమైన మార్కాపురం పట్టణానికి తరలి వెళ్లారు.

# ప్రజా ప్రభుత్వానికి ఏడాది పూర్తి

**గిద్దలూరు టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్డీయే కూటమి విజయోత్సవ సంబరాలు**

**కేక్ కట్ చేసి ఎన్డీయే కూటమి శ్రేణులకు, అభిమానులకు, తినిపించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్**

**జగన్ కు రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదు -పొదిలిలో మహిళల పై, పోలీసుల పై దాడి చేసిన వారి పై కఠిన చర్యలు**







**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 12**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి ఎన్డీఏ కూటమి శ్రేణులకు పంపిణీ చేశారు. అనంతరం రంగు రంగుల బాణ సంచా పేల్చి సంబరాలు చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేగా ముత్తుముల అశోక్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కూటమి శ్రేణులు, అభిమానులు ఆడంబరంగా సంబరాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు చేసిన అరాచకాల నుండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడుపుతున్న కూటమి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగించి నేటికీ ఏడాది పూర్తయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి సంక్షేమాన్నే లక్ష్యంగా ప్రజలకు పాలన అందిస్తుందన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ సహకారంతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ. 400 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. గత వైసీపీ పాలకులు అరాచకాన్ని ప్రోత్సహిస్తే, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో పాలించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక తట్ట మట్టి పోసి ఒక గుంత అయినా పూడ్చారా? అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ పాలనలో దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలన్నారు? బటన్ నొక్కుడు పేరుతో ప్రశ్నించే వారిని గొంతు నొక్కడమే జగన్ రెడ్డి ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళల సామాజిక స్వేచ్ఛకు, ఆర్థిక స్వేచ్ఛకు, రాజకీయ స్వేచ్ఛకు తెలుగుదేశం పార్టీ పునాదులు వేస్తే, వైసీపీ ప్రభుత్వం మహిళలను అవమానపరుస్తూ మహిళల గౌరవాన్ని కించపరుస్తూ పాలన కొనసాగించిందన్నారు. ఇటీవల అమరావతి రాజధానిలోని మహిళలను అగౌరవపరుస్తూ సాక్షి మీడియాలో జగన్ అనుచరులు మాట్లాడిన మాటలు రాష్ట్రంలోని మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు అదేవిధంగా పొదిలిలో జగన్ పర్యటన సందర్భంగా మహిళల పై, , పోలీసుల పై వైసీపీ శ్రేణులు చేసిన దాడి ఆ పార్టీ పైశాచిక తత్వానికి నిదర్శనం అన్నారు.. రాష్ట్రంలోని మహిళలను కించపరుస్తూ సొంత మీడియా , పార్టీ శ్రేణులు మాట్లాడుతుంటే, పార్టీ అధినేతగా దండించాల్సింది పోయి అలాంటి వారిని ప్రోత్సహించడం తన శాడీజానికి నిదర్శనం అని నిప్పులు చెరిగారు. . గంజాయి మూకలకు అండగా నిలవడం రౌడీ మూకలకు మద్దతు ఇవ్వడం వైసిపి అధినేత నైజం అని , రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం తో ప్రజలు సంబరాలు జరుపుకుంటుంటే అది ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి అక్కస్సుతో అరాచకం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడని వారు చేసే అరాచక కార్యక్రమాలను ప్రజలు తిప్పి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, గిద్దలూరు మండల పట్టణ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేషా వలి, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, మహిళా నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ విద్యా సంవత్సరం నుంచి అప్ గ్రేడైన మండల అప్పర్ ప్రైమరి పాఠశాల

**ప్రభుత్వ కో :ఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాల గా మార్పు**

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట -ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 12**



గిద్దలూరు పట్టణంలోని యాదవ బజార్ లోగల ఆదర్శ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు ఈ విద్యా సంవత్సరం నుంచి కో ఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేశారు గతంలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు మండల పరిషత్ యూ పి .పాఠశాలగా 382 మంది విద్యార్థుల సంఖ్య తో అలరారుతోంది. విద్యార్థుల సంఖ్యతో అనుగుణంగా కో ఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలగా రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం నాడు విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా గిద్దలూరు. ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ కో ఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. ఈసందర్భంగా కృష్ణకిశోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో టీడీపీ కూటమి ప్రభుత్వం అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసిందని పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దేశంలోనే విద్యకు మొదటి పీఠవేసే ప్రభుత్వం టిడిపి కూటమికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. 100% అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓలు ఉపాధ్యాయులు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# కొమరోలకు నూతన డిప్యూటీ ఎంపీడీవో గా జెసిహేచ్ చెన్నారావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ

**గిద్దలూరు నుంచి కొమరోలుకు బదిలీపై వచ్చిన చెన్నారావు**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**



కొమరోలు నూతన డిప్యూటీ ఎంపీడీవో గా జే సి హెచ్ చెన్నారావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఓ ఆర్ డి గా పనిచేస్తున్న షేక్ ఆదం గత ఏడాది బదిలీపై దొనకొండకు వెళ్లారు. ఆయన స్థానంలో మరొక రెగ్యులర్ ఈఓఆర్డిని నియమించకపోవడంతో ఆ పోస్టు ఖాళీగా ఉంటూ వచ్చింది. అయితే కొమరోలు గ్రామపంచాయతీ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న డి బ్రహ్మయ్యకు కొమరోలు ఈ ఓ పి ఆర్ గా ఎఫ్ ఎ సి బాధ్యతలు అప్పగించారు .దీనితో గత ఏడాది నుంచి బ్రహ్మయ్య పిఓపిఆర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఈవో అండ్ పి ఆర్ పోస్టులను డిప్యూటీ ఎంపీడీవో గా మార్పు చేసింది .కాగా గిద్దలూరు మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న జెసి చెన్నారావును బదిలీపై జిల్లా కలెక్టర్ కొమరోలు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆ మేరకు చెన్నారావు గురువారం ఎఫ్ఎసి డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న బ్రహ్మయ్య నుంచి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో చెన్నారావు కొమరోలు మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. నూతన డిప్యూటీ ఎంపీడీవోకు గ్రామ సచివాలయాల సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు , వివిధ శాఖల ఉద్యోగుల సహకారంతో మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని చెన్నారావు తెలిపారు.

# పొదిలిలో జరిగిన మహిళలపై దాడి కేసులో 9 మంది అరెస్ట్



**పొదిలి, పెన్ పవర్, జూన్ 12**

పొదిలి పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా మహిళలు, పోలీసులపై జరిగిన దాడి కేసులో 9 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నాగేశ్వరరావు చెప్పారు గురువారం నాడు పొదిలి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన సంఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో నిరసన తెలుపుతున్న మహిళల పై కొందరు చెప్పులు, రాళ్లు విసరడంతో కొందరు మహిళలు, పోలీసులు గాయపడడం జరిగిందన్నారు ఈ సంఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపారని, కేసుకు సంబంధించి ప్రస్తుతం 9 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు ఈ సంఘటనలో ఇంకా కొందరు వ్యక్తులు ఉన్నారని, త్వరలో వారిని కూడా అరెస్టు చేసి న్యాయస్థానం ముందు నిలబెడతామని అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు చెప్పారు సమావేశంలో దర్శి డివైఎస్పీ లక్ష్మీనారాయణ, పొదిలి, త్రిపురాంతకం సిఐలు వెంకటేశ్వర్లు, హసన్, దర్శి సిఐ రామారావు, పొదిలి ఎస్ ఐ వివేమన తదితరులు పాల్గొన్నారు

# సిఎస్పురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, సన్న బియ్యం పంపిణీ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 12**

చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, విద్యా కమిటీ చైర్మన్ షేక్ హుస్సేన్ బీ, విద్యా కమిటీ వైస్ చైర్మన్ బి మోహన్ రావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇన్చార్జి ఎన్ సి మాలకొండయ్య, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వెంకటరెడ్డి, లక్ష్మీదేవి, యూనిట్ ఇన్ చార్జీలు చావా చంద్రశేఖర్, కోనంగి వెంకట కొండయ్య, బత్తుల వెంకటాద్రి, వల్లపు శెట్టి వెంకటనారాయణ, యనమల రమణారెడ్డి, గొర్ల అల్లూరయ్య, చింతం నాగభూషణం మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయంలో సౌకర్యాల కల్పన కు కృషి - ఎంపీ మాగుంట

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 12**

జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్ధులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలులోని జవహర నవోదయ విద్యాలయానికి సంబంధించి 79 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ పైప్ లైనును గురువారం ఉదయం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్ధులు ఎంతో కాలంగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి ఢిల్లీలోని జవహర్ నవోదయ విద్యాలయ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. 8 నెలల కిందట ఒంగోలులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి ప్రత్యేకంగా నవోదయ విద్యాలయానికి పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గురువారం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనితో నవోదయ విద్యార్ధులకు నీటి సమస్య తీరుతుందన్నారు. తాగునీటి సమస్య



పరిష్కారానికి త్వరలో ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ, విద్యార్ధుల సౌకర్యార్ధం చేపట్టిన ఈ పథకం పనులను యుద్ధప్రాతిపదికన చేయడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కోడూరి. వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ సురేష్, ప్రిన్సిపల్ శివరామ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఐదు మందికి 10వేల రూపాయలు చొప్పున జరిమానా

### నలుగురికి జైలు శిక్ష, మరొకరికి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్




**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**

కొమరోలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదు మంది వ్యక్తులపై తాము నమోదు చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ముద్దాయిలకు గిద్దలూరు ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యుడీషియల్ మ్యాజిస్ట్రేట్ కే భరత్ చంద్ర భారీ జరిమానా జైలు శిక్ష డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తూ తీర్పు ఇచ్చారని కొమరోలు ఎస్సై జే నాగరాజు తెలిపారు .కొమరోలు మండలంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదు మందిపై ఇటీవల తాము కేసును నమోదు చేశామన్నారు. గురువారం వారిని గిద్దలూరు కోర్టులో హాజరు పరచగా ఐదు మందికి ఒక్కొక్కరికి 10,000 రూపాయలు చొప్పున భారీ జరిమానా ను న్యాయమూర్తి విధించారని ఎస్ఐ తెలిపారు. అంతేకాక వారిలో ఒకరికి నాలుగు రోజులు ,మరొకరికి మూడు రోజులు, మరో ఇద్దరికి రెండు రోజులు, ఒకరికి ఒకరోజు చొప్పున జైలు శిక్ష విధించాలని తెలిపారు. కాగా ఐదుగురిలో ఒకరికి ఆరు నెలలపాటు ఎటువంటి వాహనం నడపకుండా డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని ఎస్ఐ తెలిపారు . మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అంతేగాక వారు జరిమానా ,జైలు శిక్షకు బాధ్యులు కావలసి వస్తుందని ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు. కావున వాహనదారులు పోలీసుల సూచనలు సలహాలను రోడ్డు నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని అందుకు అతిక్రమించిన వారు శిక్షార్హులు ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు.

## ఘనంగా ఎన్డీఏ కూటమి ఏడాది విజయోత్సవ వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భముగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు చంద్రశేఖరపురం టిడిపి కార్యాలయంలో ఘనముగా ఎన్డీఏ కూటమి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి పలువురు పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా స్థానిక నాయకులు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం గడచిన ఒక సంవత్సరం కాలంలో రాష్ట్ర అభివృద్ధికి అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు విద్య వైద్యం వ్యవసాయం మహిళా సంక్షేమ వంటి రంగాల్లో ప్రభుత్వము అమలు చేసిన పథకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని కొనియాడారు ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సిక్స్ లో భాగముగా గత ప్రభుత్వంలో 3000 రూపాయలు ఉన్న సామాజిక పింఛన్ ను ఇచ్చిన మాట ప్రకారం నాలుగు వేల రూపాయలు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేసి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పంపిణీ చేశారని తెలిపారు , పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకంను అమలు చేస్తున్నారని, రైతులకు ఈ ఆర్థిక సంవత్సరం 20,000 రూపాయలు, సీఎం రిలీఫ్ పంఢ్ అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు త్వరలో అమలు చేస్తున్నారని తెలిపారు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ఈరోజు ఏడాది పూర్తయిన సందర్భంగా విజయోత్సవ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు ప్రభుత్వం చేస్తున్న పథకాలను కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీని మరింత బలోపేతం చేయుటకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇన్చార్జి ఎస్సీ మాలకొండయ్య, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ బాషా, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వెంకటరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పునుగుపాటి రవికుమార్, చావా చంద్రశేఖర్, కోనంగి వెంకట కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కువ్వారపు యేసు రత్నం, బండారు వెంకటరమణ, దర్శకుంట్ల ఆదినారాయణ, కామనబోయి వెంకటస్వామి, దేవండ్ల తిరుపతయ్య, ముద్దులూరి వెంకటరాజు, ఎడవల్లి సుబ్బయ్య, ఎనుముల రమణారెడ్డి, చింతం నాగభూషణం, కోటగిరి ప్రసాదు, రాయని వెంకటేశ్వర్లు, సామల తిరుపతిరెడ్డి, రుద్రరాజు రాజేంద్ర, మిరియం మల్లికార్జున, వెంకటనారాయణ మోహన్, నరేష్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకే కూటమి ప్రభుత్వం పెద్దపీట

- ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం - షైనింగ్ స్టార్స్ అవార్డులతో పేద విద్యార్థులకు ప్రోత్సాహం
- ఏడాదిలోనే విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలకు మంత్రి లోకేష్ నాంది
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 12**

విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ పాఠశాలలో గురువారం నాడు సాంఘిక మంత్రి సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం సన్న బియ్యంతో అన్నం పెడతామని చెప్పి పేదల ఆశలకు సున్నం పెట్టారని దుయ్యబట్టారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయ్యాక విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచారన్నారు. విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. ప్రాథమిక పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ 20వేల ప్రైజ్ మనీ తో ప్రోత్సహిస్తూ వారిలో సాధించాలనే పట్టుదలను పెంచుతున్నామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

## విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం





**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్12**

కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ అన్నారు.మండలకేంద్రమైన పుల్లల చేరువులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను గురువారం పంపిణీచేశారు.ఈ సందర్భంగా పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం,పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అధికారంలోకొచ్చిన సంవత్సరంలోపే ఎన్నోపథకాలు ప్రవేశపెట్టిందన్నారు.పాఠశాలల్లో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీచేయడం శుభపరిణా మమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనిబాగా చదవాలనే ఉద్దేశ్యంతో తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందన్నారు.1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయల చొప్పున వారి తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. సచివాలయాల వద్దకు వెళ్లి పథకానికి అర్హులయ్యేందుకు సమాచారం తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు.పాఠశాలలు తెరవక ముందే పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నా యని ఆయన తెలిపారు.కూటమి నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రభుదేవ్, విద్యాకమిటీ చైర్మన్ కొలుకులూరి.కృష్ణయ్య, జనసేన నాయకులు దాసి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొమరోలు లో ఘనంగా కూటమి ప్రభుత్వ తొలి వసంతం విజయోత్సవ సంబరాలు

### బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు





**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని కొమరోలు మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నేతలు కార్యకర్తలు గురువారం సంబరాలు చేసుకున్నారు. ఆ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు మొదట ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహం వద్ద సమావేశమై, అక్కడ నుంచి ఆంజనేయ స్వామి ఆలయకూడలివరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లారు. ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .దీనితో ఆ ప్రాంతమంతా జై తెలుగుదేశం, జై చంద్రబాబు నాయుడు , జై పవన్ కళ్యాణ్ ,జై నారా లోకేష్ ,జై జై ముత్తుముల అశోక్ రెడ్డి అనే నినాదాలతో మార్మోగింది. ఆ కార్యక్రమానికి కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకాగా పార్టీ అభిమానులు సాధారణ ప్రజలు కూడా హాజరయ్యారు.

# ఎమ్మెల్యే గారు... నన్ను ఆదుకోండి

- వైద్యం కోసం సహాయం చేయాలని వేడుకున్న మహిళ
- స్పందించిన ఎమ్మెల్యే

**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 12**

తన ఆరోగ్యం బాగోలేదని తనకు సహాయం చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వద్ద ఓ మహిళ మొరపెట్టుకుంది. స్పందించిన ఆయన మహిళకు వైద్యం కోసం చేయూతను అందించారు. గురువారం మార్కాపురం పట్టణంలో ఒక వృద్ధురాలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఎమ్మెల్యే ను తన నివాసంలో కలిసి తన ఆరోగ్య పరిస్థితిని తెలియజేసింది. ఆమె పరిస్థితిని చూసిన ఆయన మానవతా దృక్పథంతో స్పందించారు. ఆమెను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)లో చేర్పించాలని ఆసుపత్రి సిబ్బందికి ఫోన్ ద్వారా తెలియజేశారు. వెంటనే సిఫారసు లేఖను కూడా అందించారు. ఆమెకు అవసరమైన అన్ని వైద్య సహాయాలను అందజేయాలని సూచించారు. అంతేకాకుండా ఎలాంటి అవసరం వచ్చినా ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. తన మొబైల్ నెంబర్ తో పాటు తన వ్యక్తిగత సహాయకుడి (పిఏ) ఫోన్ నెంబర్ కూడా అందజేశారు. ప్రజా ప్రతినిధి అంటే ప్రజలకు సేవ చేయడమే అని రుజువు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులు లక్ష్యం దిశగా రాణించాలి

**శాసనసభ్యులు ఉగ్ర**

**– రూ. 23 లక్షల వ్యయంతో నిర్మించిన**

**గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు**





విద్యార్థులు లక్ష్యం దిశగా రాణించాలని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పీఎం శ్రీ క్రింద మంజూరైన రూ. 23.10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం శాసనసభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరక్షరాస్యత లేకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆశయమని, విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి, ఎమ్మెస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల అనంతరం పునఃప్రారంభమైన పాఠశాలలు

**తొలి రోజు పలుచనగా కనిపించిన తరగతి గదులు.**

**విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర సామాగ్రి పంపిణీ.**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**

వేసవి సెలవుల అనంతరం మండలంలోని పాఠశాలలు గురువారం పునః ప్రారంభమయ్యాయి .దీనితో విద్యార్థుల రాకతో పాఠశాలలు కళకళలాడాయి. అయితే పలు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పలుచనగా కనిపించింది. పాఠశాల ప్రారంభించిన మొదటి రోజు కావడంతోపాటు శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో విద్యార్థులు తొలిరోజు పాఠశాలకు వచ్చేందుకు ఉత్సాహం చూపలేదని తెలిసింది .కాగా సోమవారం నుంచి విద్యార్థులు అందరూ పాఠశాలలకు వస్తారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలిపారు. గురువారం పాఠశాలలకు హాజరైన విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా మధ్యాహ్నం భోజనం అందించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సరఫరా చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా పాఠ్యపుస్తకాలు ,నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు ,బూట్లు, టైలు, తదితర వాటిని ప్రధానోపాధ్యాయులు,,ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. కాగా గత 15 రోజులుగా గ్రామ గ్రామాన ముమ్మురంగా సాగిన ప్రైవేటు పాఠశాలల ప్రచార హోరుకు బుదవారంతో తెర పడింది.

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా

# పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం

**సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం.**

**కొమరోలు ఘనంగా కూటమి తొలి వసంత విజయోత్సవ వేడుకలు జరుపుకున్న కూటమి పార్టీల నేతలు ,కార్యకర్తలు**







**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నదని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు .రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం తొలి వసంతం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో గురువారం కొమరోలు మండలంలో కూటమి ప్రభుత్వ తొలి వసంత వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వ విజయోత్సవ సంబరాలు కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి , మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వ విజయోత్సవ కేకును వెంకటేశ్వర్లు యాదవ్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా తొలి ఏడాదిపాలన పూర్తి చేసుకున్నదని ,ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవ సంబరాలను ప్రజలు జరుపుకుంటున్నారని ఆయన చెప్పారు .గత ప్రభుత్వానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సుపరిపాలన అందిస్తున్నదని అన్నారు .ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు .రైతుల సంక్షేమం కోసం టైటిల్ డీడ్ యాక్ట్ ను రద్దుచేసి రైతులలో భయాందోళన దూరం చేశారని మూడు వేల రూపాయలు ఉన్న సామాజిక పెన్షన్ 4వేలకు పెంచి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎంతో మేలు చేశారన్నారు .మంచాలకు పరిమితమై ఉన్న వికలాంగులకు పెన్షన్ను 15 వేలకు పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దే అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నదని ,నేటి నుంచి తల్లికి వందనం పథకం సమర్ధవంతంగా అమలు అవుతున్నదని అన్నారు .ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారని, అంతేగాక రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏడాది ఇరవై వేల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయనున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న పేదలకు బిల్లులో 60 శాతం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శ ప్రభుత్వంగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నదని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ మండల కన్వీనర్ తిరుమలరెడ్డి ,,గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్ షేక్ హసీనా ,కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, తెలుగుదేశం పార్టీ నేతలు పులకుర్తి వెంకటేశ్వర్లు , పాలుగుళ్ల మల్లికార్జునెడ్డి ,,అంబారపు సుబ్రహ్మణ్యం, మేడం జ్యోతి రెడ్డి, తుమ్మలపెంట వెంకటరమణ , మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ నబి , నరసింహులు, పేరాల లక్ష్మీనరసయ్య, బిజ్జం వెంకట్రామిరెడ్డి, పెనుగొండ వెంకటరమణ ,పాలుగుళ్ళ విజయకుమార్ రెడ్డి ,షేక్ నాయబ్ రసూల్ ,షేక్ బిన్నీ భాష ,షేక్ షన్ను, జనసేన పార్టీ మండల కన్వీనర్ గజ్జలకొండ నారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి ,మండల అధ్యక్షులు వడ్డీ వెంకట్రామిరెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కూటమి ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# రైతు సమస్యలతో నాటకా లా!

## టిడిపి, వైసిపిలపై మండిపడ్డ సైదా



**పొదిలి, పెన్ పవర్ జూన్ 12**

రైతు సమస్యలను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం, వైకాపా పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు పొదిలిలో ఆయన గురువారం నాడు మాట్లాడుతూ తెలుగుదేశం వైసిపి పార్టీల పై మండిపడ్డారు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే పేరుతో బుధవారం నాడు పొదిలి పట్టణంలో వైసీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆడిన నాటకం ప్రజలకు అర్థమైందని సైదా ఎద్దేవా చేశారు నిజంగా జగన్మోహన్ రెడ్డి రైతుల సమస్యల పరిష్కారానికి వస్తే, రైతాంగాన్ని సమీకరించి వారితో మాట్లాడి వారి సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించాలి గాని జిల్లా వ్యాప్తంగా వైసిపి కార్యకర్తలని, ప్రజలను పొదిలికి తరలించాల్సిన అవసరం ఏమి వచ్చిందని సైదా ప్రశ్నించారు వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి రైతుల సమస్యలను అడ్డం పెట్టుకొని పొదిలిలో బల ప్రదర్శన నిర్వహించారే తప్ప, రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన రాలేదని సైదా ఆక్షేపించారు అలాగే అధికారపక్షమైన తెలుగుదేశం పార్టీ సాక్షి టీవీ డిబేట్లో అమరావతి రాజధాని మహిళలను కించపరిచారనే ఆరోపణలతో జగన్ రైతు డ్రామాను అడ్డుపెట్టుకొని నిరసన తెలుపడం ద్వారా తన ఉనికిని చాటుకునేందుకు ఆ పార్టీ నాయకులు తెర వెనక నాటకం ఆడించారని సైదా విమర్శించారు రైతాంగ సమస్యలను పరిష్కరించి, వారికి మేలు చేకూర్చిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని సైదా స్పష్టం చేశారు రైతులకు 87 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని సైదా గుర్తు చేశారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రెండు కోట్ల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన చెప్పారు జలయజ్ఞం ద్వారా అనేక నీటి ప్రాజెక్టులు నిర్మించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని సైదా ఈ సందర్భంగా స్పష్టం చేశారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని సైదా చెప్పారు అలాగే ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో రైతులకు నష్టపరిహారం కల్పించడం ద్వారా వారికి అండదండగా కాంగ్రెస్ పార్టీని నిలిచిందని సైదా తెలిపారు అధికారపక్షమైన తెలుగుదేశం, ప్రతిపక్షమైన వైసీపీ పార్టీలు రైతుల సమస్యలను అడ్డం పెట్టుకొని, తద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నాయని సైదా ఆక్షేపించారు ఇటువంటి జిమ్మిక్కులను రెండు పార్టీలు మానుకొని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా వారి మన్ననలు పొందాలని సైదా హితువు పలికారు.

# పొదిలి మండల వ్యవసాయాధికారిగా శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్ జూన్ 12**

మండల వ్యవసాయాధికారిగా దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు ఈ మేరకు ఆయన గురువారం నాడు తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఇప్పటివరకు వ్యవసాయ అధికారిగా పనిచేసిన షేక్ జైను లాబ్దిన్ కనిగిరి కి బదిలీ అయ్యారు నూతనంగా వ్యవసాయాధికారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి, తన శక్తి వంచన లేకుండా సేవలు అందిస్తానని చెప్పారు నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డికి వ్యవసాయ కార్యాలయంలోని సిబ్బంది తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేజీబీవీ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, బియ్యం పంపిణీ

## పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 12**

చంద్రశేఖరపురం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాలలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీలకు పాఠ్యపుస్తకాలు, బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా చంద్రశేఖరపురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వము విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు, విద్యార్థినీల పోషణకు అవసరమైన నాణ్యమైన బియ్యము అందజేసినట్లు తెలిపారు విద్యార్థినిలకు పాఠశాల ప్రారంభం రోజునే విద్యారంగాన్ని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు విద్యార్థినిలు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వెంకటరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి యన్ సి మాలకొండయ్య, యూనిట్ ఇంచార్జీలు చావా చంద్రశేఖర్, కోనంగి వెంకటకొండయ్య, బత్తుల వెంకటాద్రి, జగన్నాథం లక్ష్మీదేవి, వెంకటనారాయణ, అల్లూరయ్య కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో 130 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు
- డిజేఆర్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పై నగరంలో భారీ ర్యాలీ
- పాల్గొన్న మాగుంట, నూకసాని బాలాజీ, డా. సీతారామయ్య, గంగాడ సుజాత

















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 12**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఒంగోలు నియోజక వర్గంలో 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. గురువారం టిడిపి,జనసేన, బిజెపి కూటమి గత ఏడాది సార్వత్రిక ఎన్నికలలో చారిత్రాత్మక విజయాన్ని సాధించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దామచర్ల జనార్దన్ రావు నేతృత్వంలో ఒంగోలు నగరంలో విజయోత్సవ భారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో ముఖ్య అతిథిగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన సభలో దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని, అనుభవజ్ఞులైన నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. సైకో ప్రభుత్వాన్ని సాగనంపడంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు 164 స్థానాలను కూటమికి కట్టబెట్టి చారిత్రాత్మక విజయాన్ని అందించారని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు, మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగిందని, ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేయనున్నట్లు ఆయన తెలిపారు. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగిందని, గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన తల్లికివందనం హామీని నిలబెట్టుకుంటున్నాం అన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని జనార్దన్ రావు స్పష్టం చేశారు. ఈ సభలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత,రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ ఛైర్మన్ డా. నూకసాని బాలాజీ, పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ డా. కే. సీతారామయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, జనసేన నాయకులు కంది రవిశంకర్ మాట్లాడారు. విజయోత్సవ ర్యాలీ నెల్లూరు బస్టాండ్ సెంటర్ లోని రాజధాని సెంటర్ నుండి ప్రారంభమై ట్రంకురోడ్డు మీదుగా అద్దంకి బస్టాండ్ లోని ఎన్ టి ఆర్ విగ్రహం వరకు సాగింది. ఈ ర్యాలీలో తెలుగుమహిళలు నృత్యాలు చేసి సందడి చేశారు. ర్యాలీ ప్రారంభ సమయంలో దామచర్ల, మాగుంట సుపరిపాలన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ వై.వి సుబ్బారావు, ఒంగోలు ఏఎంసీ మాజీ ఛైర్మన్ లు సింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, శివపురం వెంకట్రావు, కొఠారు. నాగేశ్వర రావు, బండారు మదన్, బొల్లినేని వాసు కృష్ణ, టి.అరుణ, పఠాన్ హనీఫ్ ఖాన్, కఫిల్ బాషా, తాతా ప్రసాద్, కామరాజు గడ్డ కుసుమకుమారి, ఆర్ల వెంకటరత్నం, టి.అనంతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫీజు పోరు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**బుర్రా మధుసూదన్ యాదవ్**



**కందుకూరు పెన్ పవర్, జూన్ 12:**

వైసీపీ అనుబంధ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 13వ తారీకున జరగనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో విద్యార్థి యువజనలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజు రియంబర్స్మెంట్లు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసింది. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కల్లబొల్లి మాటలతో సంవత్సరకాలం కూటమి ప్రభుత్వం యువతను దగా చేసిందని విమర్శించారు. ఒకపక్క విద్యార్థులు ఫీజులు చెల్లించలేక కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేసి పరీక్షలకు విద్యార్థులను దూరం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించటం చేతగాక చేతులెత్తేసిన ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన నిరుద్యోగ భృతి ని కూడా అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ఈనెల 13వ తారీఖున జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుంది అనంతరం కలెక్టర్లకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

## బేస్తవారిపేటలో తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు

**కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు**



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 12:**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నదని కంభం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి పేర్కొన్నారు .రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం తొలి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో గురువారం మండల కేంద్రమైన కూటమి ప్రభుత్వ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఘనంగా వేడుకలు ఘనంగానిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వ విజయోత్సవ కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా తొలి ఏడాదిపాలన పూర్తి చేసుకున్నదని ,ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవ సంబరాలను ప్రజలు జరుపుకుంటున్నారని ఆయన చెప్పారు .గత ప్రభుత్వానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సుపరిపాలన అందిస్తున్నదని అన్నారు .ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు .రైతుల సంక్షేమం కోసం టైటిల్ డీడ్ యాక్ట్ ను రద్దుచేసి రైతులలో భయాందోళన దూరం చేశారని మూడు వేల రూపాయలు ఉన్న సామాజిక పెన్షన్ 4వేలకు పెంచి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎంతో మేలు చేశారన్నారు .మంచాలకు పరిమితమై ఉన్న వికలాంగులకు పెన్షన్ను 15 వేలకు పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దే అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నదని ,నేటి నుంచి తల్లికి వందనం పథకం సమర్ధవంతంగా అమలు అవుతున్నదని అన్నారు .ఆగస్టు నెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారని, అంతేగాక రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏడాది ఇరవై వేల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయనున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న పేదలకు బిల్లులో 60 శాతం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శ ప్రభుత్వంగా పేరు ప్రఖ్యాతులు గడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జి రామలింగారెడ్డి, మట్టా రమేష్, రోషన్ బాబు,సత్యం కృష్ణ, ముప్పూరి రాము, మన్యాలు, దూదేకుల సైదులు, కూల్ డ్రింక్స్ భాష,తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ఆహ్వానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 12**

దివ్యాంగ బాలుర వసతి గృహంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతి నుండి 12 వ తరగతి ఆపై తరగతులు, ప్రత్యేక విద్య కోర్సుల తరగతులు చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఒంగోలులోని సంతపేటలో నిర్వహించే వసతి గృహం నందు ఉచిత భోజనం, వసతి, ప్రతినెలా కాస్మోటిక్ సదుపాయం ప్రభుత్వం నిబంధనల ప్రకారం కల్పిస్తారని చెప్పారు. ప్రత్యేక సహాయకుడు సౌలభ్యం కూడా కలదన్నారు. శారీరిక అంగవైకల్యము, పాక్షిక అంధత్వము, పాక్షిక వినికిడి లోపం కలిగి ప్రభుత్వ వైద్య శాఖల నుండి ధ్రువీకరణ పత్రం పొందిన దివ్యాంగులైన బాలురు అర్హులన్నారు. మరిన్ని వివరాల కోసం కార్యాలయంలో గల 08592-281310 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**కందుకూరు పెన్ పవర్, జూన్ 12:**

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్? ఇండియా విమానం ప్రమాదం దుర్ఘటనపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతటి ఘోర ప్రమాదం ఊహించలేనిదని చెప్పారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే వార్త ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సంతానం తెలిపారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటిస్తూ భగవంతుడు మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.



## కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

**విద్యార్థులతో యోగాసనాలు వేయించి ఉల్లాసపరిచిన ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు.**

**విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర యూనిఫాంలో పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.**











**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**

కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ చదువుతున్న విద్యార్థులకు గురువారం నుంచి ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేస్తున్నట్లుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి పునః ప్రారంభమయ్యాయి. ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు గురువారం నుంచి సన్నబియ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు .దీనితో విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు .ఆ కార్యక్రమాన్ని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు .కాగా పాఠశాల ప్రారంభం కాగానే విద్యార్థులతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యోగాంధ్రలో భాగంగా యోగాసనాలు వేయించి ఉల్లాసపరిచారు .అంతేకాక యోగ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు . అనంతరం విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా సరఫరా అయిన యూనిఫామ్ లను పాఠ్యపుస్తకాలను స్కూల్ కిట్టు ను ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం పంపిణీ చేశారు. విద్యార్థులు వాటిని సద్వినియోగపరచుకొని గొప్ప విద్యావంతులు కావాలని ఆయన కోరారు .ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని, అందువలన విద్యార్థుల తల్లిదండ్రులు సందేహాలను, భయాందోళనలను విడనాడి తమ చిన్నారులను ప్రభుత్వ హైస్కూల్ కు పంపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమకు సహకరించాలని ఆయన కోరారు. విద్యార్థులు కూడా సక్రమంగా పాఠశాలకు వస్తూ ఉపాధ్యాయులు అందించే విద్యాబోధనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ షేక్ మహబూబ్ సుభాని ,వైస్ ఛైర్మన్ కొమరోలు లక్ష్మీదేవి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడాదిలోనే ఇంటూరి మార్క్ పాలన

## ఏడాదికే 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు -ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## 2029లో మరలా ఎమ్మెల్యే ఇంటూరి ని గెలిపించాలి -టిడిపి నాయకుల ఉద్ఘాటన

## భారీ ర్యాలీ నిర్వహించిన కందుకూరు టిడిపి శ్రేణులు -భారీగా పాల్గొన్న కూటమి నేతలు













**కందుకూరు పెన్ పవర్, జూన్ 12:**

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం నియోజకవర్గంలో కూటమి నేతలు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వరకు కూటమి నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. పసుపు కండువాలు, కూటమి పార్టీల జెండాలతో, మహిళలు సాంప్రదాయక దుస్తుల్లో, యువత బాణా సంచాలు, డీజే సంగీతంతో ర్యాలీ భారీగా కొనసాగించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆకాంక్షలను కోసం భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో శక్తివంచన లేకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పార్టీ నాయకులు తెలియజేశారు. సుపరిపాలనతో ప్రభుత్వ ఏర్పడిన తొలి సంవత్సరంలోనే అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలకు భరోసా కల్పించిందన్నారు.

రాష్ట్రం అభివృద్ధి మార్గంలో వేగంగా సాగుతోంది. రైతుల సంక్షేమం, విద్యుత్ సరఫరా మెరుగుదల, యువతకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడంలో ఈ ప్రభుత్వం మొదటి సంవత్సరం దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధ్యర్యంలో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తున్నాము. కూటమి ప్రభుత్వం సంవత్సరంలోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల మన్నలను పొందిందని పార్టీ నాయకులు తెలిపారు. నియోజకవర్గంలో ఏడాదిలోనే సుమారు 100 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, బిటి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించిన ఘనత ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు చెందింది అన్నారు. ఏడాదికే ఇన్ని అభివృద్ధి పనులు చేస్తే వచ్చే నాలుగు సంవత్సరాలలో నాగేశ్వరరావు ఇంకా ఎన్ని అభివృద్ధి పనులు చేస్తారో అర్థం చేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఏ సమయంలోనైనా నాయకులతో పని లేకుండా ఎమ్మెల్యే నాగేశ్వరరావును నేరుగా కలిసి సమస్య విన్నవించుకునే స్వతంత్రత ఉంది అన్నారు. కావున అలాంటి నాయకుడిని మరల 2029లో కందుకూరులో గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ర్యాలీ ముగిసిన తర్వాత ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేకును కూటమి నాయకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు .

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్ , ముచ్చు శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, పొడపాటి సుధాకర్, అల్లం వెంకటేశ్వర్లు, గుర్రం మాల్యాద్రి,వడ్డెళ్ళ రవిచంద్ర, మేడ మల్లికార్జున, ముప్పవరపు వేణు, కూనం నరేంద్ర, అత్తోట మధుబాబు, పులిచర్ల వెంకటసుబ్బారెడ్డి, నాదెళ్ల వెంకట రమణయ్య , నవులూరి రాజా రమేష్, వలేటి మధు, చదలవాడ కొండయ్య గోచిపాతల మోషే,రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, మోదడుగు వెంకటేశ్వర్లు, షేక్ మున్నా, కాకుమాని హర్ష, సవిడిబోయిన వెంకటకృష్ణ, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ సలాం, ముచ్చు వేణు, షేక్ రూబీ, చుండూరి శ్రీను, చనమాల శ్రీధర్, షేక్ మూస, బద్దిపూడి శికామణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, అల్లం సుమతి, కంసాని మయూరి, ద్రాక్షయని, అన్ని వార్డు గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కూటమి నేతలు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ప్రజల ప్రభుత్వం... కూటమి ప్రభుత్వం

- ఏడాది పాలనలో అభివృద్ధి పరుగులు
- మార్కాపురంలో అంబరాన్ని అంటిన సంబరాలు
- భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు
- మార్కాపురం, పొదిలి లలో తాగునీటి సమస్య తీరుస్తా
- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 12**

అభి వృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి సీఎం చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎన్డీఏ పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా మార్కాపురం పట్టణంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని అల్లూరు పోలేరమ్మ దేవస్థానం నుండి సప్తగిరి లాడ్జి సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. గత సంవత్సర కాలంలో ఎన్డీఏ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, గత ప్రభుత్వ హయాంలో ప్రజలు శోభకు గురయ్యారని అన్నారు. ఇప్పుడు సాక్షి యాజమాన్యం మహిళలను వేశ్య లగా చిత్రీకరించూడం దారుణం అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఏకైక మార్గం వెలుగొండ ప్రాజెక్టు అని, గత వైసిపి పాలనలో అది పూర్తి చేసినట్టు స్థూపం వేసి జగన్ రెడ్డి వెళ్లిపోయారని, వీరుని ఏమని పిలవాలో తనకు అర్థం కావట్లేదని అన్నారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. త్వరలోనే మార్కాపురం నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించడానికి 390 కోట్ల రూపాయలతో టెండర్లు త్వరలోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మార్కాపురం పట్టణం పొదిలి పట్టణాలకు త్రాగునీరు అందించడానికి 200 కోట్ల రూపాయలతో టెండర్లు పిలవబోతున్నామని అన్నారు. గ్రామాల్లో వచ్చే నాలుగు సంవత్సరాలలో సీసీ రోడ్లు వేస్తానని, పారిశ్రామికంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఎన్డీఏ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు , అన్ని మండలాల తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## అర్హులైన వైద్యులనే గర్భిణులు సంప్రదించాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 12**

గర్భిణులు అర్హులైన వైద్యులనే సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన ఛాంబర్ లో పిసిపియన్.డిటి యాక్ట్ జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశము నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణులు నాటు వైద్యులను, ఆర్.ఎంపిలను ఆశ్రయించవద్దని చెప్పారు. ఆర్ఎంపిలు గర్భిణీస్త్రీలను అల్ట్రాసౌండ్ స్కానింగ్కు రిఫర్ చేయకూడదని, గర్భిణీస్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పొందడం వలన మాతృమారణాలు, శిశు మరణాలు నియంత్రించవచ్చని చెప్పారు. 9 నెలల గర్భిణీ సమయంలో కనీసం రెండుసార్లు స్కానింగ్ తప్పనిసరి అని, పిల్లల పెరుగుదల తెలుసుకునేందుకు, జన్యుపరమైన వ్యాధులు, అంగ వైకల్యాలు నిర్ధారించుట కోసం ప్రతీ గర్భిణీ స్త్రీ అర్హులైన వైద్యులనే సంప్రదించాలని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పటల్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు ఉచితంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నాటు వైద్యులు, ఆర్ఎంపిలు గర్భిణీ స్త్రీలకు వైద్యం చేసినా, అల్ట్రాసౌండ్ స్కానింగ్ కు రిఫర్ చేసిన వారి వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాతపూర్వకంగా గాని, స్వయంగా కానీ ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో విధిగా ప్రతి నెల 5 వ తేది లోపల ఫారం ఎఫ్ ఫామ్ పి.సి.పి.యన్.డి.టి వెబ్ పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రులలో నిపుణుల కమిటీ ద్వారా అడిట్ నిర్వహించాలని కమిటీ సభ్యులకు తెలిపారు. 70 రోజులు గడువు తేదీ ముగిసియున్న స్కాన్ సెంటర్స్ రెన్యువల్స్, రిజిస్ట్రేషన్లను సర్టిఫికెట్స్ ఇవ్వాలని చెప్పారు. ఆడపిల్లల రేషియో తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పి.సి.పి.యన్.డి.టి యాక్ట్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. లింగ నిర్ధారణ గురించి ఎటువంటి వాణిజ్య ప్రకటనలు చేయకూడదని సూచించారు. అలా ఎవరైన స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు లింగ నిర్ధారణపై ప్రకటనలు ఇచ్చినట్లు తెలిసినట్లైతే వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లాకలెక్టర్ ఆదేశాల ప్రకారం పి.సి.పి. యన్.డి.టి యాక్ట్ పటిష్ఠంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరిగా జిల్లా అప్రపియేట్ అధారిటి నందు నమోదై సంబంధిత హాస్పటల్ చట్టంలోని సూచనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే తగు జరిమానా, జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, రిజిష్టర్ కాకుండా స్కానింగ్ కేంద్రాలు నిర్వహించిన యెడల పి.సి.పి.యన్.డి.టి యాక్ట్ ప్రకారం శిక్షార్హులని తెలిపారు. డివిజన్ పరిధిలో గల ఆసుపత్రుల యాజమాన్యాలు, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు పాటిస్తూ పి.సి.పి.యన్.డి.టి యాక్ట్ ను పటిష్ఠంగా అమలు చేయడంలో వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ సూరిబాబు, సర్వజన ఆసుపత్రి ప్రసూతి విభాగ అధిపతి డాక్టర్ సంధ్యారాణి, సర్వజన ఆసుపత్రి చిన్న పిల్లల విభాగ అధిపతి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఐ.అండ్ పి.ఆర్. ప్రతినిధి వేణుగోపాల్, సర్డ్స్ యన్.జి.ఓ. అధ్యకురాలు డాక్టర్ లక్ష్మి , డాక్టర్ పద్మజ, డాక్టర్ సౌజన్య , డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీవాణి , డాక్టర్ శ్రవణ్ కుమార్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వడి వడిగా... బడిబాట












**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్**

వేసవి సెలవులలో నిశ్శబ్దంగా ఉన్న పాఠశాలలు ఒక్కసారిగా పిల్లలతో సందడిగా మారాయి. ఆటపాటలతో మునిగి తేలిన చిన్నారులు గురువారం పాఠశాలలు పున ప్రారంభం కావడంతో బ్యాగులు చేతబట్టి బడిబాట పట్టారు. చాలా రోజుల తర్వాత కొత్తగా విద్యార్థులు బడిబాట పట్టడంతో కొంతమంది చిన్నారులు మారం చేశారు. వారిని తల్లిదండ్రులు వెంట తీసుకొని వచ్చి పాఠశాలల వద్ద వదిలేశారు. మరో కొంతమందిని తమ అవ్వతాతలు వెంట తీసుకొని వచ్చి బడి వద్ద దిగబెట్టారు. దీంతో ఇన్ని రోజులు బోసిపోయిన పాఠశాలలన్నీ మళ్లీ విద్యార్థులతో కళకళలాడుతూ కనిపించాయి.

## తాటిచెర్ల మోటు లో దర్గా అభివృద్ధికి 10,000 విరాళం అందజేసిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

### బోనేనికి ధన్యవాదాలు తెలిపిన దర్గా కమిటీ సభ్యులు.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు లో నూతనంగా నిర్మిస్తున్న దర్గా అభివృద్ధికి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ 10 వేల రూపాయల విరాళం ప్రకటించి గురువారం దర్గా కమిటీ సభ్యులకు అందజేశారు. తాటిచెర్ల మోటు లో దర్గా నిర్మాణానికి ఆ గ్రామ ప్రజలు చర్యలు తీసుకున్నారు. ఆ మేరకు నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే దర్గా నిర్మాణానికి విరాళం ఇవ్వవలసిందిగా దర్గా కమిటీ సభ్యులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన వెంకటేశ్వర్లు యాదవ్ దర్గా నిర్మాణ అభివృద్ధికి తనవంతుగా 10,000 రూపాయలు విరాళం ప్రకటించి గురువారం దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు దూదేకుల ఖాదర్ బాషాకు అందజేశారు. దర్గా అభివృద్ధికి విరాళం అందజేసిన వెంకటేశ్వర్లు యాదవ్ కు దర్గా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భూపాల్ ,మేకల పెద్ద నరసింహ, పాశం బాల వెంకటరెడ్డి, మీనిగ బాల వెంకటేశ్వర్లు,,తాటిచెర్ల వెంకటేశ్వర్లు ,బోగోలు నడిపి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో కరాటే విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహణ



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 12**

గిద్దలూరు సాయి టెక్నో స్కూల్ ఆవరణంలో కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ . సిద్ధార్థ కరాటే డు అకాడమీ ఏపీ వైస్ ప్రెసిడెంట్ నల్లూరి మోహన్ రావు జడ్జి గా వ్యవహరించారు. కరాటే మాస్టర్ సుబ్రహ్మణ్యంకు సంబంధించిన 40 మంది విద్యార్థులకు బెల్ట్ అప్గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మోహన్ రావు, గిద్దలూరు రూరల్ సీఐ జి రామకోటయ్యలు బెల్ట్ ల ప్రధానం చేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్ అందించారు. ఈసందర్భంగా గిద్ద లూరు రూరల్ సీఐ జె. రామకోటయ్యమాట్లాడుతూ ప్రభుత్వం బాలికలకు ఉచిత కరాటే శిక్షణ ఇచ్చేలా ప్రోత్సహిస్తుందని, ప్రతి చిన్నారి ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలన్నారు. సిద్ధార్థ కరాటే అకాడమీ చైర్మన్ మోహన్ రావు మాట్లాడుతూ సిద్ధార్థ అకాడమీ సర్టిఫికెట్ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉపయోగపడుతుందని అంతేకాకుండా కరాటే తో ఆత్మవిశ్వాసం పెం పొందించుకొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ జెవి. నారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎం.రంగారెడ్డి, సెక్రటరీ తిరుమల డిపో షబ్బీర్లతో పాటు సాయి టెక్నో స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 12**

చంద్రశేఖరపురం పట్టణంలోని ఎస్టీ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమావేశమును సిపిఐ మండల సహాయ కార్యదర్శి గువ్వల నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ పాల్గొన్నారు పార్టీ కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల ప్రాధాన్యతను తెలియజేశారు ప్రజల సమస్యలను కేంద్రంగా చేసుకొని పోరాట కార్యచరణను రూపొందించాలని అభిప్రాయపడ్డారు జిల్లా మహాసభను దర్శిలో జూన్ 21,22,23 తేదీలలో అలాగే రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఆగస్టు 23,24,25న జరుగుతాయని జయప్రదం చేయాలని కోరారు.

# రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యం

### మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్

**విజయపురిసౌత్ జూన్ 12 (పెన్ పవర్)**



రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా టీడీపీ,జనసేన నేతలు విజయపురిసౌత్ లోని అంబేద్కర్ సెంటర్ లో గురువారం కేకే కట్ చేశారు.ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు.కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి దూసుకుపోతుందన్నారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,జనసేన అధ్యక్షుడు రాహుల్,ఆడెపు కోటయ్య,బొబ్బిలి చంద్రశేఖర్,మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్,కట్టారాజు,మస్తాన్, చరణ్,బన్ను తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# నాలా చట్టం రద్దు



### - వ్యవసాయ భూములపై ప్రభావం
### - రియల్ ఎస్టేట్లో కొత్త ఆశలు

**పెన్ పవర్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జూన్, 12**

రాష్ట్ర ప్రభుత్వం నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్స్ అసెస్మెంట్ (నాలా) చట్టాన్ని రద్దు చేయాలన్న నిర్ణయం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో కీలక సంస్కరణగా పరిగణించబడుతోంది. ఈ చట్టం ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టబడింది? దీని వల్ల లాభాలు, నష్టాలు ఏమిటి? ప్రస్తుత ప్రభుత్వం దీన్ని రద్దు చేయాలనే ప్రయత్నానికి;;కారణాలు ఏమిటి? ఈ అంశాలను తెలుసుకుందాం ... ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ల్యాండ్ (కన్వర్షన్ ఫర్ నాన్-అగ్రికల్చరల్ పర్పసెస్) చట్టం, 2006 (చట్టం నం. 3 ఆఫ్ 2006) జనవరి 2, 2006న రాష్ట్ర శాసనసభలో ఆమోదించబడింది. ఈ చట్టం డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమల్లోకి వచ్చింది. ఈ చట్టం 1963లోని నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్స్ అసెస్మెంట్ చట్టాన్ని రద్దు చేస్తూ వ్యవసాయ భూములను వ్యవసాయేతర ఉపయోగాలకు (వాణిజ్య, పారిశ్రామిక, గృహనిర్మాణం) మార్చే ప్రక్రియను నియంత్రించడానికి రూపొందించబడింది.

**చట్టం ప్రవేశపెట్టడానికి కారణాలు**

2006లో నాలా చట్టం ప్రవేశపెట్టడానికి ప్రధాన కారణం వ్యవసాయ భూముల దుర్వినియోగాన్ని నియంత్రించడం మరియు భూ మార్పిడి ప్రక్రియను పారదర్శకంగా, చట్టబద్ధంగా చేయడం వంటి ప్రధాన కారణాలు ఉన్నాయి. ఆ కాలంలో రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న రియల్ ఎస్టేట్ రంగం, పట్టణీకరణ, మరియు పారిశ్రామిక అభివృద్ధి కారణంగా వ్యవసాయ భూములు విచ్చిన్నంగా వ్యవసాయేతర ఉపయోగాలకు మార్చబడుతున్నాయి. 1963 నుంచి అమలులో ఉన్న నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్ అసెస్మెంట్ చట్టం పారదర్శకత లోపం వల్ల భూ మార్పిడి అనుమతులు రహస్యంగా జరిగాయి.;;1970 నుంచి 2005 వరకు 2 లక్షల వరకు వ్యవసాయ భూములు అక్రమంగా మార్పిడి చేయబడ్డాయని ఒక అంచనా ఉంది. ఈ ప్రక్రియలో అక్రమాలు, అవినీతి నివారణ కోసం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఒక నిర్దిష్ట ప్రక్రియను రూపొందించారు. 2006 నాలా చట్టం ద్వారా వన్-టైమ్ కన్వర్షన్ ట్యాక్స్



(ఓటీసీ) విధించబడింది, ఇది విజయవాడ, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్లలో 2శాతం మరియు ఇతర ప్రాంతాల్లో 3శాతం రేటుతో లెక్కించబడింది.

**నాలా చట్టం వల్ల లాభాలు**

నాలా చట్టం భూ మార్పిడి ప్రక్రియను క్రమబద్ధీకరించింది. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఆమోదం తప్పనిసరి చేయడం ద్వారా అక్రమ మార్పిడులు తగ్గాయి. 2006 నుంచి 2018 వరకు ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం (సుమారు రూ.500 కోట్లు) సమకూరిందని అంచనా ఉంది.;;ఈ నిధులు గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం ఉపయోగించబడ్డాయి. వ్యవసాయ భూములను అనవసరంగా వ్యవసాయేతర ఉపయోగాలకు మార్చకుండా కొంతమేర నియంత్రణ సాధ్యమైంది.నాలా చట్టం వల్ల లాభాలు ఉన్నప్పటికీ, దీని అమలులో అనేక సమస్యలు ఎదురయ్యాయి. కన్వర్షన్ ట్యాక్స్ (2-3శాతం భూ విలువ) రియల్ ఎస్టేట్ డెవలపర్లు మరియు సామాన్య ప్రజలకు ఆర్థిక భారంగా మారింది. ఉదాహరణకు నరసరావుపేట లో 1 ఎకరం భూమి మార్కెట్ విలువ రూ.5 కోట్లు అయితే కన్వర్షన్ ట్యాక్స్ రూ. 15 లక్షల వరకు ఉండేది. భూ మార్పిడి కోసం ఆర్డీఓ ఆమోదం కోసం చట్టం ప్రకారం గరిష్ఠ సమయం 60 రోజుల వరకు వేచి ఉండాల్సి రావడం, అనేక కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2007లో కృష్ణా జిల్లాలో ఈ చట్టం అమలు కారణంగా భూ రిజిస్ట్రేషన్లు పూర్తిగా స్తంభించాయి. రెవెన్యూ శాఖలో అవినీతి, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ చట్టం అమలు సమర్థవంతంగా జరగలేదని విమర్శలు వచ్చాయి.రియల్ ఎస్టేట్ డెవలపర్లు నాలా ట్యాక్స్తో పాటు,



అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలకు;;కన్వర్షన్ ఛార్జీలు చెల్లించాల్సి రావడం వల్ల డబుల్ ట్యాక్సేషన్ సమస్య ఎదురైంది.

**ప్రస్తుత ప్రభుత్వం రద్దు నిర్ణయం**

2025 మార్చి 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం నాలా చట్టాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రకటించింది.;;నాలా చట్టం అనవసరమైన పరిపాలనా సంక్లిష్టతలను సృష్టిస్తోందని, ఇది వ్యాపార సౌలభ్యానికి;;అడ్డంకిగా ఉందని ప్రభుత్వం భావిస్తోంది. క్రెడై ఆంధ్రప్రదేశ్ మరియు ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థలు ఈ చట్టం రద్దు కోసం దీర్ఘకాలంగా ఒత్తిడి చేస్తున్నాయి. ఈ రద్దు ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెరిగి, ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని అంచనాగా ఉంది. ఆటోమేటిక్ భూ మార్పిడి విధానం ద్వారా, ట్యాక్స్ చెల్లించడం ద్వారా భూ మార్పిడి సులభతరం చేయాలని, ప్రజలు అనేక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తొలగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**రియల్ ఎస్టేట్ రంగం పెరుగుదల**

2024-25లో ఆంధ్రప్రదేశ్లో రియల్ ఎస్టేట్ రంగం 12శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని క్రెడై నివేదికలు సూచిస్తున్నాయి. నాలా చట్టం రద్దు ద్వారా ఈ వృద్ధి మరింత పెరిగే అవకాశం ఉంది. ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అంచనా ప్రకారం నాలా చట్టం రద్దు ద్వారా రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రంలోకి రాగలవని అంచనా వేసింది.;;నాలా ట్యాక్స్ రద్దు వల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి రూ.100-150 కోట్ల ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉంది, కానీ ఇతర రంగాల ద్వారా ఈ నష్టాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నాలా చట్టం రద్దు నిర్ణయం ఆంధ్రప్రదేశ్లో రియల్ ఎస్టేట్ మరియు పారిశ్రామిక రంగాలకు కొత్త ఊపిరి లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఈ చట్టం రద్దు వల్ల వ్యవసాయ భూముల సంరక్షణపై దీర్ఘకాలిక ప్రభావం పడనుంది. 2023లో ఏపీలో దాదాపు 12,000 ఎకరాల భూములు వ్యవసాయేతర భూములుగా మార్చబడ్డాయి. ఈ ప్రమాదాన్ని నివారించటానికి ప్రభుత్వం నాలా చట్టం రద్దు ద్వారా పారదర్శకత, సౌలభ్యం, మరియు ఆర్థిక వృద్ధిని సమతుల్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ

# 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి..





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 12:**

జిల్లాలోని వివిధ రకాల నిపుణులు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్స్, చార్టెడ్ అకౌంట్స్, ఉపాధ్యాయులు లెక్చరర్స్, పారిశ్రామివేత్తలు , వ్యాపారస్తులు, స్టూడెంట్స్ వంటి వివిధ రకాల నిపుణులతో మేధావుల సమావేశం రాజేంద్రనగర్లో గల గొట్టిపాటి కళ్యాణ మండపం నందు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య వక్తగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి విచ్చేశారు. విచ్చేసిన అనంతరం మోడీ 11 సంవత్సరాల సుపరి పాలన మీద ఎగ్జిబిషన్ని ప్రారంభించి వీక్షించడం జరిగింది. అనంతరం అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.**

పాలనను సేవగా సేవను సంస్కారంగా రాజకీయాలలో మార్పు చేసిన వ్యక్తి శ్రీ నరేంద్రమోడి అని సత్యకుమార్ అన్నారు. పదవి రాగానే తమ కుటుంబ, బంధువుల ఆస్తి, పాస్తులను పెంచుకోవటం లేదా వారసత్వ రాజకీయాలకు శ్రీకారం చుట్టటమే చూస్తూ వస్తున్న ప్రజానీకం మోడీ నాయకత్వంలో “సబ్ కా సాత్-సబ్ కా వికాస్” స్ఫూర్తితో పాలనలో వస్తున్న మార్పును ప్రజానీకం స్పష్టంగా గమనిస్తున్నారని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో విదేశాంగ విధానం మేలైన మార్గంలో పయనిస్తోందన్నారు. ఓవైపున మన గత వైభవ వారసత్వాన్ని నిలుపుకుంటూ దీర్ఘకాలంగా నిలిచిపోయిన ప్రజల ఆకాంక్షలను సాకారం చేస్తూ నరేంద్రమోదీ సర్కార్ 3వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా అవతరించేందుకు దూసుకుపోతోందన్నారు.

ప్రధాని మోదీ గారి పాలన దేశ సమగ్ర ప్రగతికి అంకితమైంది. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమం, డిజిటల్ పరివర్తన, పేదరిక నిర్మూలన దిశగా సాగింది. దేశం ఆర్థికంగా బలపడింది. నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసింది. ప్రధాని మోదీ పాలనలో.. పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు 4.50 కోట్ల ఇళ్లను కట్టించారు. మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయుష్మాన్ భారత్ తో 50 కోట్ల మందికి పైగా ఆరోగ్య భరోసా కల్పించారు. రైతుల కోసం పీఎం కిసాన్, సాయిల్ కార్డ్, కిసాన్ క్రెడిట్ కార్డ్స్ తెచ్చారు. మహిళల ఆత్మాభిమానం నిలిపేలా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించారు. ఉచిత వంట గ్యాస్, జన్ ధన్ యోజన, ముద్ర వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మన యోగాకు ప్రపంచ ఖ్యాతి తెచ్చారు. “సబ్ కా సాథ్ సబ్ కా విశ్వాస్” మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలనను ప్రధాని మోదీ అందిస్తున్నారు. అందుకే ఆయన్ని ప్రపంచం విశ్వ నాయకునిగా కీర్తిస్తోంది.

**“వికసిత్ భారత్” నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.**

నరేంద్రమోడీ చిన్నతనంలో వాళ్ల అమ్మగారు సుదూర ప్రాంతాల నుంచి మంచినీరు, వంట వండేందుకు కట్టెల పొయ్యి, కరెంటు లేకపోవటం, ఆడవాళ్ళకి మరుగుదొడ్లు లేకపోవడం ఇటువంటి విషయాలపై ఎంతో ఆలోచించి వారు ప్రధాన మంత్రి అయిన మరుక్షణమే మహిళల ఆత్మగౌరవానికి ఇబ్బంది లేకుండా ఉండడం కోసం మరుగుదొడ్లు నిర్మించారని అలాగే వంట వండేటప్పుడు కట్టెల పొయ్యి కష్టాల నుంచి దూరం చేస్తూ ఈరోజున ప్రతి గిరిజన గ్రామంలో కూడా ప్రతి

**బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు**

ఇంట్లో గ్యాస్ పొయ్యి ఏర్పాటు చేశారని, వాటితో పాటు జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీరు అందే విధంగా చేశారని వాటితోపాటు ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ కాకముందు చాలా గ్రామాలలో కరెంటు లేక చాలా గ్రామాలు చీకట్లో మగ్గిపోయిన రోజుల నుంచి గ్రామాలలో విద్యుత్ వెలుగులను తీసుకురావడంలో నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేశారని తెలిపారు.

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ....**

నరేంద్రమోడీ గత 11 సంవత్సరాలుగా సంక్షేమాన్ని దేశ అభివృద్ధిని సమతూకంగా చూసుకుంటూ పరిపాలన చేస్తున్నారని అన్నారు. గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న సమయంలో ఏ ఒక్క రోజు కూడా నరేంద్రమోడీ ప్రభుత్వం మీద అవినీతి స్కాములు, ఆరోపణలు, లేకుండా పాలన సాగించడం అనేది చాలా గొప్ప విషయం అని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్రమోడీ. 11 సంవత్సరాల మోడీ పాలనలో భారత ప్రగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగించామని ప్రపంచ వ్యాప్తంగా చాలామంది ఆశ్చర్యపోతున్నారని అన్నారు. 2014లో భారతదేశ నామినల్ జిడిపి సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో జిడిపి సుమారు 4.3 ట్రిలియన్ యుఎస్ డాలర్లు 11 ఏళ్లలో జిడిపి రెట్టింపు అయిందని అన్నారు. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, మాజీ మంత్రివర్యులు శనక్కాయల అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, టుబాకో బోర్డు చైర్మన్, చిడిపోతు యశ్వంత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కార్యక్రమ కన్వీనర్ చరక కుమార్ గౌడ్, కోకన్వీనర్లు మంత్రి సుగుణ, దేసు సత్యనారాయణ, గోవాడ వెంకటకృష్ణారావు, మరియు నాయకులు ఈదర శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, నేరెళ్ల మాధవరావు, కృష్ణారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు..

### గ్రూప్ సమస్యను

# రాజకీయం చేయొద్దు

### పోలేరమ్మ గ్రూప్ సభ్యులు ఆవేదన



**బెల్లంకొండ జూన్ 12 పెన్ పవర్**

గ్రూపులో నెలకొని ఉన్న కొద్దిపాటి సమస్యలను.. కొంతమంది రాజకీయం చేస్తున్నారని. నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పోలేరమ్మ డ్వాక్రా మహిళా పొదుపు సంఘం సభ్యులు గురువారం తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాల నుండి పోలేరమ్మ గ్రూపు సభ్యులుగా ఆర్గనైజర్ గా ఉన్న వల్లపు శ్రీలక్ష్మి. సభ్యుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ. తీసుకున్న అప్పు జమ చేయకపోవడం. సకాలంలో తీసుకున్నప్పుడు చెల్లించకపోవడం. ఇలాంటి సమస్యలు పునరావతమవుతున్నాయని. రెండు మూడుసార్లు గ్రూప్ సభ్యులందరం కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలు పునరావడం కాకూడదని మాట్లాడుకోవడం జరిగిందని అయినప్పటికీ అదే సమస్యలు మళ్లీ గ్రూపులో పునరావృతం చేస్తూ. సభ్యుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటుందని దీని కోసమే కొత్తగా డబ్బులు తీసుకునే సమయంలో ఈ సమస్యలు మళ్లీ రిపీట్ కాకుండా ఉండటం కోసం గ్రూపులోని తొమ్మిది మంది సభ్యులు. వల్లిపు శ్రీలక్ష్మిని తొలగించి. గ్రూప్ లో ఎలాంటి సమస్యలు పునరాగం కాకుండా ఉండటం కోసం అందరి అభిప్రాయం మేరకు గ్రూపులో మరో ముగ్గురిని కొత్త వ్యక్తులను జాయిన్ చేసుకోవడం జరిగింది. ఇదంతా గ్రూప్ సభ్యుల యొక్క అభిప్రాయం వరకు నిర్ణయం జరిగింది. గ్రూపులో ఏ ఒక్కరు డబ్బులు కట్టకపోయినా మిగిలిన 9 మంది సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనిలో దృష్టిలో ఉంచుకొని. ఇలాంటి సమస్యలు పునరావడం కాకుండా ఉండటం కోసం నిర్లక్ష్యం వహిస్తున్న కొంతమందిని తొలగించడం జరిగింది. దీనిలో భాగంగానే వల్లపు లక్ష్మి మరో ముగ్గరిని కూడా తొలగించి మరో ముగ్గురుని కొత్త వ్యక్తులను ఈ గ్రూపులో జాయిన్ చేసుకోవడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఉద్దేశపూర్వకంగా తొలగించామని. గ్రూపు పై దుష్ప్రచారం చేయడం సబబు కాదని సభ్యులు వాపోయారు. గ్రూపు నిర్ణయాలలో %బిచీళీ% గానీ యానిమేటర్ గాని సిసిగానీ ఎలాంటి సంబంధం లేదు.. గ్రూపులో లావాదేవులైన. లాభనష్టాలైనా పూర్తి బాధ్యత వహించాల్సింది గ్రూపులను సభ్యులందరూ కాబట్టి గ్రూపులో సభ్యులందరూ ఐక్యమత్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని కాబట్టి గ్రూప్ సమస్యను ఎవరు రాజకీయం చేయొద్దని గ్రూప్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్గనైజర్.. తమ్మిశెట్టి తులసి ట్రెజరీ. టి ఈశ్వరమ్మ. వి తిరుపతమ్మ కే గణేష్ వారి బి సామ్రాజ్యం ఓ భాగ్యలక్ష్మి మస్తానమ్మ జి వెంకట నాగమ్మ ఈ వెంకటలక్ష్మి. ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దసరా నుంచి మెట్రో పనులు షురూ...



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్‌లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్లను కూడా ఆహ్వానించిందిమరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు. మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు-కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్‌లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం - చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతువాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం కేంద్రం అందించే సహకారంతో పాటుగా.. బ్యాంకుల నుంచి రుణం సేకరించనున్నారు. ఆందులో భాగంగానే ఏడీబీ ప్రతినిధులు సోమవారం విశాఖలో పర్యటించారు.

## కమలం క్యాడర్ లో నిరుత్సాహం
## నమ్ముకున్న వాళ్లకు రాని పదవులు

**విజయవాడ, జూన్ 12, (న్యూస్ పల్స్):** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరిపై వత్తిడి పెరుగుతున్నట్లుంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ బీజేపీ నేతలకు అన్యాయం చేస్తుందన్నది పార్టీలో అందరి నోటా వినిపిస్తున్న మాట. కేంద్ర నాయకత్వంపైనా, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుపైన వత్తిడి తెచ్చి ఎక్కువ పదవులను రాబట్టుకునేలా ప్రయత్నించడంలో పురంద్రీశ్వరి విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మొన్నటి ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలను పొత్తులో భాగంగా తీసుకున్నారని, అదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేస్తున్నా పెదవి విప్పడం లేదని కొందరు నేతలు అంటున్నారు. బీజేపీకి కేటాయించిన నాలుగైదు పోస్టుల్లోనూ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన వాళ్లకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని, బీజేపీలో తొలి నుంచి ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించుకోవడంలో చిన్నమ్మ ఫెయిల్ అయ్యారని సొంత పార్టీ నేతలేఅంటున్నారు. సామాజికవర్గం కోణంలో కూడా పదవుల పంపిణీ బీజేపీకి కేటాయించిన విషయంలో జరగలేదని అంటున్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల విషయంలో కేంద్రపార్టీ నాయకత్వం తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి పదవులు ఇస్తుంటే, నామినేటెడ్ పదవులు మాత్రం ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఇవ్వడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన ప్రమేయం ఏమీ లేదని... పురంద్రీశ్వరి అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ తన ప్రమేయం ఏమీ లేదని చెబుతున్నారు. కేవలం కేంద్ర నాయకత్వం సూచనల మేరకే అన్ని పదవుల భర్తీ జరుగుతుందని చెబుతున్నారు. పురంద్రీశ్వరి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ తన ప్రమేయం లేకుండానే నేరుగా టీడీపీ నాయకత్వం కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి పదవులను భర్తీ చేస్తున్నారని అంటున్నారు. బీజేపీ నాయకులు మాత్రం తమకు పదవులు దక్కకపోవడానికి కారణం పురంద్రీశ్వరిమెతకవైఖరి అని చెబుతున్నారు. పట్టుబట్టే నైజం లేకపోవడం వల్లనే చాలా పదవులు తమకు రాకుండా కోల్పోవాల్సి వస్తుందని, ఇకనైనా త్వరలో బర్తీ కానున్న పోస్టుల్లో బీజేపీ నేతలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చిన్నమ్మపై వత్తిడి తెచ్చేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారు.

## వైజాగ్ నుంచి నేరుగా అబుదాబి

**విశాఖపట్టణం, జూన్ 12, (న్యూస్ పల్స్):** ఆంధ్రప్రదేశ్ నుండి విదేశాలకు కనెక్టివిటీని పెంచేందుకు విశాఖపట్నం-అబుదాబి మధ్య విమాన సర్వీసులు ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్నాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ ఈ సేవలను వారానికి నాలుగు రోజులు నడపనుంది. జూన్ 15 నుండి విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య కూడా విమాన సర్వీసు ప్రారంభమవుతుంది. విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జులై 2 నుండి విజయవాడ నుండి కర్నూలుకు ఇండిగో విమాన సర్వీసును ప్రారంభించనుంది.ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు కనెక్టివిటీలో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం-అబుదాబి మధ్య అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 13 (శుక్రవారం) నుంచి ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య నడిచే ఈ విమానం సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో (వారానికి నాలుగు రోజులు).. విశాఖ విమానాశ్రయం నుంచి ఉదయం 9.45 గంటలకు బయల్దేరి వెళుతుందని పేర్కొన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో అబుదాబి నుంచి అదే రోజు మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి విశాఖపట్నంకు చేరుకుంటుందని తెలిపారు.అలాగే విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీసు జూన్ 15 నుంచి ప్రారంభంకానుంది. ఈ విమానం మధ్యాహ్నం 1.55కి విశాఖపట్నం చేరుకొని తిరిగి 2.25కి భువనేశ్వరకు వెళ్తుంది అన్నారు. ఇటు జూన్ 2 నుంచి విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మరోవైపు ఇండిగో విమానయాన సంస్థ జులై 2 నుంచి విజయవాడ నుంచి కర్నూలుకు విమాన సర్వీసును ప్రారంభించనుంది. దక్షిణ భారత సేల్స్ డైరెక్టర్ సౌరభ్ సచ్‌దేవా ఈ విషయాన్ని తెలిపారు.విజయవాడ నుంచి దుబాయ్, సింగపూర్‌లకు కూడా విమాన సర్వీసులు నడపాలని ఏపీ ఛాంబర్స్ కోరింది. గతంలో సింగపూర్‌కు ఇండిగో విమానాలు నడిపినప్పుడు మంచి స్పందన వచ్చిందని ఛాంబర్స్ గుర్తు చేసింది. ఈ మేరకు సౌరభ్ సచ్‌దేవా బృందం ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్‌రావుతో సమావేశమైంది. గతంలో ఇండిగో సింగపూర్‌కు విమానాలు నడిపినప్పుడు 80 శాతం సీట్లు నిండాయని గుర్తు చేశారు. దుబాయ్, సింగపూర్‌లకు విమాన సర్వీసులు చాలా అవసరమన్నారు. త్వరలో ప్రారంభంకానున్న ఈ సర్వీసుల ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయన్నారు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ కొత్త విమాన సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలో ప్రధాన టెక్ హబ్‌లలో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చు అన్నారు. ఇటు విశాఖ-భువనేశ్వర్ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతుంది అన్నారు.

# ఏడాదిలో ఎంతో పరిణితి

**హైదరాబాద్ పెన్ పవర్:**
నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాల తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్.ఏపీ భవిష్యత్తుతో ముడిపడిన నాయకుడు నారా లోకేష్. ఇంతింతై వటుదింతై అన్నట్టు నారా లోకేష్ తనను తాను ఆవిష్కరించుకున్నారు. ఇబ్బందులతోపాటు చిక్కుముళ్లను అధిగమించి భావి నాయకుడిగా ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకున్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగుదేశం పార్టీని నడిపించే సైనికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. టిడిపిని నడిపించే భావి నాయకుడిగా పార్టీలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోగలిగారు. ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ.. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. నిజమైన నాయకుడు ఇలా ఉండాలి అనే మాదిరిగా ప్రత్యర్థుల నుంచి సైతం అభినందనలు అందుకున్న నేత నారా లోకేష్.నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాలు తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ప్రస్తుతం రెడ్ బుక్ క్రియేటర్ గా ప్రతిపక్ష పార్టీలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు లోకేష్. లోకేష్ 1.0 ఒక ఎత్తు.. 2.0 అన్నది మరో ఎత్తు అన్నట్టు విశ్వరూపం చూపిస్తున్నారు. ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్రబాబును అనుసరిస్తూనే పాలిటిక్స్ లో తనకంటూ ఒక కొత్త వరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటి అంటే కుమారుడు వాట్సాప్ గవర్నెన్స్ ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.నారా లోకేష్ ను నిశితంగా పరిశీలిస్తే ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ గణనీయంగా పెరిగాయి అని ఒప్పుకోక తప్పని పరిస్థితి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా

ఉన్నాయి. అందుకే తెలుగుదేశంలో భావి నాయకుడిగా లోకేష్ కీర్తించబడుతున్నారు. లోకేష్ ఇంటా గెలిచారు.. రచ్చ కూడా గెలుస్తున్నారు. అటు బిజెపి అగ్రనాయకత్వం సైతం లోకేష్ విషయంలో

సానుకూలత ప్రదర్శిస్తోంది. ఏ నోటితో అయితే లోకేష్ వారసత్వ రాజకీయం పై మాట్లాడారో.. అదే నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విందుకు పిలిచారంటే లోకేష్ పరిమితి ఏ స్థాయిలో పెరిగిందో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే లోకేష్ టిడిపి భావి నాయకుడు. అందులో ఎంతవరకు అనుమానం లేదు. కానీ ఆయన కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

# 16 గజాల్లో 3 అంతస్తులా.. కూల్చేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:**
16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మిస్తుండటం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో చర్చనీయాంశమైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఈ నిర్మాణం చూసి ఆశ్చర్యపోయారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని వెంటనే కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. తక్కువ స్థలంలో ఇంత పెద్ద నిర్మాణం ఎంతవరకు సురక్షితమని ప్రజలు అనుకుంటున్నారు.16 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవనం కట్టడం సాధ్యమా.. నో డౌట్ అసాధ్యమనే సమాధానం వస్తుంది. కానీ ఓ వ్యక్తి మాత్రం 16 గజాల స్థలంలో మూడంస్తుల భవనాన్ని నిర్మించాడు. ఏం జరిగిందని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు తెలిశాయి.. ఈ భవనం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమగోదావర జిల్లా ఉండి నియోజకవర్గంలో నిర్మించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.. దీనిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆ ప్రాంతానికి వెళ్లారు.. ఈ భవనాన్ని చూసి షాకయ్యారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని పంచాయతీ కార్యదర్శిని వెంటనే కూల్చివేయాలని ఆదేశించారు.పాలకోడేరు మంగయ్య చెరువు సమీపంలో చిన్న స్థలంలో ఈ భవనం కడుతుండటం చర్చనీయాంశమైంది. రోడ్డు పక్కన స్థలం ఉండటంతో చాలామంది ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలోనే రఘురామ కంటపడింది. స్థానికులు అనుమతులు తీసుకోలేదని చెప్పడంతో డిప్యూటీ స్పీకర్ సీరియస్ అయ్యారు. పంచాయతీ కార్యదర్శిని పిలిచి.. ఆ భవనాన్ని



అనుమతి లేకుండా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. ఆ భవనాన్ని కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో ఈ భవనం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంత తక్కువ స్థలంలో మూడు అంతస్తులు నిర్మించడం అంత సేఫ్ కాదంటున్నారు.హైదరాబాద్‌లో కూడా ఓ వ్యక్తి 8 గజాల్లో రెండు అంతస్తుల భవనాన్ని నిర్మించి అందరికి షాకిచ్చాడు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఒక వ్యక్తి తన స్థలాన్ని ప్లాట్లుగా అమ్మారు. అందులో 8.8 గజాల స్థలం మిగిలింది.. ఆ స్థలంలో రెండు అంతస్తుల

ఇల్లు కట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇది ఒక ప్రహరీలా కనిపిస్తున్నా, రెండంతస్తుల ఇల్లు. ఆ స్థలం ముందు భాగంలో 6 అడుగులు, వెనుకకు వెళ్లేసరికి 2 అడుగులు వెడల్పు ఉంది. పొడవు మాత్రం 20 అడుగులు ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో చిన్న ఆఫీసును, పైన బాత్రూమ్ అటాచ్ చేసిన రూమ్‌ను అద్దెకు ఇచ్చాడు. ఇలా ప్రతి గజాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

# వన్ ఇయర్ లో ఏం చేశారంటే...

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది.. రాజధాని అమరావతి, పోలవరం, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోంది. పింఛన్ డబ్బుల్ని రూ.4వేలకు పెంచారు.. డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీలకు నిధులు, గ్రామాల్లో రోడ్లు, రైతులకు సాయం, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. రాజధాని అమరావతి పనులు మళ్లీ మొదలయ్యాయి.. పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ పనులు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్ల నిధులు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 4 వేల కిలోమీటర్ల రోడ్లు వేసింది.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 వేలకు పైగా గ్రామీణ పేదలకు మినీ గోకులాలు నిర్మించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో 20 వేల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో %చీూజ% గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, శ్రీసిటీలో రూ.5 వేల కోట్లతో %వా+% ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, రూ.65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో రూ.96,862 కోట్లతో %దీజూా% రిఫైనరీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో %మీవీజు% పార్కులు ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఇలా భారీగా పెట్టుబడులు వచ్చాయి.ఎన్డీఏలో టీడీపీ ముఖ్యమైన భాగస్వామిగా ఉండటంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్లు సాధించారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలకు కేంద్రం రూ.5 వేల కోట్లు ఇచ్చింది.విశాఖకు రైల్వే జోన్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు మొదలయ్యేలా చూసింది. రూ.72 వేల కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ.70 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రూ.2245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేసింది.మిగిలిన



పథకాల విషయానికి వస్తే.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశారు.. మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదాన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ నెలలోనే "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూడా అమలు చేయనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఇవాళ "తల్లికి వందనం" నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి రానుంది. అంతేకాదు %ఔష్టఖ్రూాజూజూ% గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల సేవలు అందిస్తున్నారు. దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలను రూ.25 వేలకు పెంపు.. చేనేతలకు %+ు% ఎత్తివేశారు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు.. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.వీటితో పాటుగా టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేయడంతో పాటు యాప్ ల భారం తగ్గించారు. ఉద్యోగులకు ఏడాది కాలంలో రూ.7500 కోట్లు విడుదల చేశారు. . అంగన్వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లాభం చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశారు. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవుల సొమ్ము విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో %ుజూ%తో ఒప్పందం చేసుకుని స్థలం కేటాయించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూములు కేటాయించారు. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఎలాగైనా 2029 నాటికి అమరావతి, పోలవరం ప్రాజెక్టును ఓ కొలిక్కి తీసుకురావాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేంద్రం సహకారంతో వచ్చే నాలుగేళ్లు అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి నిధుల సమస్య వెంటాడుతుండగా.. కేంద్రం సహకారంతో ముందుకు సాగుతామంటున్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధిని కొనసాగించాలంటే అంత ఆషామాషీ కాదు.. వచ్చే నాలుగేళ్లు ఎన్నో సవాళ్లు ఎదురవ్వడం ఖాయమనే చెప్పాలి. మరి చంద్రబాబు తనకు ఉన్న అనుభవంతో ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఇంగ్లండ్ సిరీస్‌కు రిషబ్ పంత్ సిద్ధం.. టెస్టు జెర్సీలో మెరిసిన డైనమిక్ బ్యాటర్

- ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు రిషబ్ పంత్ ఎంపిక
- సంప్రదాయ తెల్ల జెర్సీలో ఫొటోలకు ఫోజులిచ్చిన పంత్
- కొంతకాలం తర్వాత జాతీయ జట్టులోకి పునరాగమనం
- పంత్ రాకతో భారత మిడిల్ ఆర్డర్‌కు బలం
- ఐపీఎల్ ముగియడంతో అంతర్జాతీయ క్రికెట్‌పై దృష్టి సారించిన ఆటగాళ్లు
- పంత్ ఆటతీరు సిరీస్‌లో కీలకం కానుందని అభిమానుల ఆశ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు డైనమిక్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరగనున్న ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్‌కు అతను సన్నద్ధమవుతున్నాడు. కొంతకాలం విరామం తర్వాత జాతీయ జట్టులోకి తిరిగివచ్చిన పంత్, భారత టెస్టు జట్టు సంప్రదాయ తెల్ల జెర్సీలో కనిపించి, రాబోయే క్రికెట్ సవాలుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఉత్సా హంగా ఎదురుచూస్తున్నా నని సంకేతాలిచ్చాడు .ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ కోసం టీమిండియా సన్నాహాలకు సంబంధించిన చిత్రాలు, రీల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో పంత్ పునరాగమనంపై చర్చ మరింత తీవ్రమైంది. తాజాగా బయటకొచ్చిన ఫొటోల్లో పంత్ సహా జట్టు సభ్యులందరూ టెస్టు క్రికెట్ సంప్రదాయాన్ని ప్రతిబింబించే వైట్స్ ధరించి కనిపించారు. ముఖ్యంగా పంత్ జట్టులోకి తిరిగి రావడాన్ని అభిమానులు ఎంతగానో ప్రశంసిస్తున్నారు. భారత మిడిల్ ఆర్డర్‌లో దూకుడు కీలక అనుభవం తీసుకొచ్చే ఆటగాడిగా పంత్‌ను పరిగణిస్తున్నారు. ఇటీవల ముగిసిన
ఐపీఎల్‌లో పాల్గొన్న పలువురు అగ్రశ్రేణి ఆటగాళ్లు తిరిగి జాతీయ జట్టు విధుల్లో చేరడంతో, ఇంగ్లండ్‌తో జరగబోయే ఈ టెస్టు సిరీస్‌పై అందరి దృష్టి నెలకొంది. ఐపీఎల్ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు ఆటగాళ్లు సజావుగా మార డాన్ని ఇది సూచిస్తోంది. జట్టు సభ్యులందరూ ఒక్క చోట చేరిన తరుణంలో రిషబ్ పంత్ ప్రదర్శన కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. అతని విధ్వంసకర బ్యాటింగ్, చురుకైన వికెట్ కీపింగ్ సిరీస్‌లో నిర్ణయాత్మక ప్రభావం చూపుతాయని ఆశిస్తున్నారు. ఇంగ్లండ్‌తో జరగను న్న ఈ పోరు ఉత్కంఠభరితంగా సాగుతుందని అందరూ భావిస్తున్నారు.

# ఏదైనా ప్రత్యేకంగా చేయడానికి ఇదే సరైన సమయం: గౌతమ్ గంభీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్‌ఇండియా , ఇంగ్లండ్ మధ్య జూన్ 20 నుంచి అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా, రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లి రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్లతో సీనియర్లు లేకుండానే గిల్ సేన ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో ఏదైనా ప్రత్యేకంగా చేసి తమను తాము నిరూపించుకోవడానికి యువ ఆటగాళ్లకు ఇదే సరైన సమయం అని టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. 'ప్రస్తుతం మనం ఉన్న స్థితిని రెండు కోణాల్లో చూడొచ్చు. మొదటిది.. మనం ముగ్గురు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవిచంద్రన్ అశ్విన్) లేకుండా బరిలోకి దిగుతున్నాం. రెండో కోణం.. దేశం కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయడానికి మన చేతుల్లో అద్భుతమైన అవకాశం ఉంది. ఈ బృందంలో.. ఆకాంక్ష, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని నేను భావిస్తున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మనం కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వస్తే.. మనం పోరాడటం ప్రారంభిస్తే.. ప్రతి సెషన్, ప్రతి గంట, ప్రతి బంతినీ మనం చిరస్మరణీయంగా మలుచుకోగలం. దాన్ని ఈరోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి లేదు' అని గంభీర్ భారత జట్టుతో అన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇంగ్లండ్ టూర్‌కు ముందు ఐపీఎల్ (%శ్రూా%) మధ్యలో టెస్ట్ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్లను కొద్ది రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరు ప్రకటించారు. అంతకుముందు ఆస్ట్రేలియా టూర్ మధ్యలో రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

# శుభ్‌మన్ గిల్ బ్యాట్‌పై 'ప్రిన్స్'..





**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం శుభ్‌మన్ గిల్ భారత టెస్టు జట్టు సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. జూన్ 20 నుంచి ఇంగ్లండ్, టీమ్‌ఇండియా మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నిర్వహించిన ఫోటోషూట్ చిత్రాలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ చిత్రాల్లో గిల్ బ్యాట్‌పై ఎంఆర్‌ఎఫ్ లోగోతో పాటు అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'ప్రిన్స్' అనే ట్యాగ్ కనిపించింది.

అయితే దీనిపై సోషల్ మీడియాలో పలు విమర్శలు వస్తున్నాయి. విరాట్ కోహ్లిని అభిమానులు 'కింగ్' అని, సచిన్ తెందూల్కర్‌ను 'గాడ్' అని పిలుస్తుంటారు. కానీ వారు ఎప్పుడూ తమ బ్యాట్‌లపై ఫ్యాన్స్ ఇచ్చి ట్యాగ్‌లను ఉపయోగించలేదు. గిల్ మాత్రం 'ప్రిన్స్' అని తన బ్యాట్ మీద రాసుకున్నాడంటూ గిల్‌ను తప్పుబడుతూ కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. 'శుభ్‌మన్ గిల్‌కు స్వీయ వ్యామోహం ఎక్కువగా ఉంది. అతడి అయిదేళ్ల కెరీర్‌లో విదేశాల్లో ఒక్క సెంచరీ కూడా లేదు. టెస్ట్ యావరేజ్ 35 కన్నా తక్కువగా ఉంది. సెనా (%ాజుచీూ%)పై కూడా మంచి రికార్డు లేదు.' "సచిన్ తెందూల్కర్ తన బ్యాట్ మీద ఎప్పుడూ 'గాడ్' అని రాసుకోలేదు. అలాగే విరాట్ కోహ్లి కూడా 'కింగ్' అనే ట్యాగ్ ఉన్న బ్యాట్‌తో ఆడలేదు. బాగా ఆడితే దిగ్గజాల నుంచే ట్యాగ్స్ వస్తాయి. కానీ సోషల్ మీడియా నుంచి కాదు" అని పలువురు క్రికెట్ అభిమానులు తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో పోస్టులు పెట్టారు.

# ఫ్యామిలీ బ్యూటీ హార్ట్ బీట్ పెంచుతోందే!



యషికా ఆనంద్ ట్రెడిషనల్ లుక్‌లో అబ్బురపరి చింది





చిత్రాంగద సింగ్ యొక్క అద్భుతమైన Instagram ఫోటోలు ఉత్సాహాన్ని రేకెత్తించాయి!

నేచురల్ బ్యూటీలను తెలుగు ఆడియన్స్ ఏ రేంజ్ లో ఆరాదిస్తున్నారో చెప్పాల్సిన పనిలేదు. అందులో నూ సౌత్ లో తమిళ్, కర్నాటక, కేరళ నుంచి ఏ భామ లాంచ్ అయినా వాళ్లను ఆదరించడంలో ఎంతో చొరవ చూపిస్తున్నారు. ఒకప్పుడు ముంబై బ్యూటీలపై చూపించే అభిమానమంతా ఒక్కసారిగా సౌత్ భామ లపై మళ్లడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో సౌత్ భామల పోటీని ఉత్తరాది భామలు తట్టుకోలేకపోతున్నారు.ఓటీటీ సిరీస్ లనుంచి లాంచ్ అయ్యే సౌత్ భామలకు అంతే ఆదరణ దక్కుతుంది. తాజాగా 'టూరిస్ట్ ఫ్యామిలీ' లో నటించిన యోగలక్ష్మి అంతే ప్రేమను పొందుతుంది. ఓటీటీలో డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ అయింది. ఈ సినిమాలో యోగక్ష్మి పాత్ర చిన్నదే అయినా కనిపించినంత సేపు అందంతో ఆకట్టుకుంది. నేచురల్ అందంతా అలరించింది. మంచి పెర్ఫార్మర్ అనిపించింది.అమ్మడి నటనకు కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. దీంతో ఎవరీ బ్యూటీ అంటూ ఇంటర్నెట్ సెర్చ్ చే యడం మొదలు పెట్టారు. పెద్దగా సమాచారం దొరకలేదు గానీ ఈసినిమా కంటే ముందే 'హార్ట్ బీట్', 'సింగప్పే' అనే వెబ్ సిరీస్ ల్లో నటించింది. ఈ రెండు సిరీస్ లు పెద్దగా ఆడలేదు. ఈ మధ్యనే యూట్యూబ్ లో రిలీజ్ అయిన 'మ్యాచ్ ఫిక్సింగ్' అనే షార్ట్ పిల్మ్ లో నటించింది.అంతకు మించి ఈ బ్యూటీకి సంబంధించిన సమాచారం లేదు. కానీ నటిగా మంచి ఫ్యూచర్ కనిపిస్తుంది. అమ్మడి ట్యాలెంట్ ను గుర్తించి చాలామంది అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఇన్ స్టాలో మాత్రం కొన్ని ఫోటోలు..వీడియోలు వైరల్ అవుతున్నాయి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com